సాక్షి 24|7

సూర్యాపేట

సోమవారం 1-1-2018

కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు



పేటలో శ్రీనిధి కళాశాలలో నూతన సంవత్సర వేడుకల్లో విద్యార్థినుల జోష్

‘పవర్’ఫుల్..!

24 గంటల విద్యుత్ ప్రారంభం

- ఒక రోజు ముందుగానే నిరంతర విద్యుత్ సరఫరా
- ఒక్క రోజులోనే ఆరు వేల మిలియన్ యూనిట్లు పెరిగిన వాడకం
- ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించుకోవాలని అధికారుల విజ్ఞప్తి
- సరఫరాలో లోటుపాట్లను అంచనా వేస్తున్న అధికారులు

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. రైతులకు కొత్త సంవత్సరం కానుకగా డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచే వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సీఎం ప్రకటించిన దానికంటే ఒక రోజు ముందుగానే గత నెల 30వ తేదీ అర్ధరాత్రి నుంచే నిరంతర విద్యుత్ సరఫరాకు విద్యుత్ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గత శనివారం అర్ధరాత్రి 2 గంటల నుంచి అన్ని ఫీడర్లతో సరిసమానంగా, వ్యవసాయ ఫీడర్లకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నారు. సప్లయ్‌లో లోటుపాట్లను అంచనా వేసేందుకు ఈవిధంగా ఒక రోజు ముందు నుంచే నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు ప్రకటించారు.



నల్లగొండ : ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 3,85,105 ఉన్నాయి. దీంట్లో ఆటోమెటిక్ స్టార్టర్లు కలిగిన కనెక్షన్లు 3,61,165 ఉండగా, స్టార్టర్లు లేనివి 23, 940 ఉన్నాయి. అన్ని కేటగిరీలతో పాటు వ్యవసాయానికి కూడా కోతల్లేని విద్యుత్ సప్లయ్ చేస్తుండటంతో విద్యుత్

- మిగతా 10లో ▶



నయా జోష్..!

అంబరాన్నంటిన కొత్త సంవత్సర సంబరాలు

- ఫొటోలు 8,9,16లో

హ్యాపీ న్యూ ఇయర్.. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువతీ యువకుల నృత్యాలు, బాణసంచా పేలుళ్లతో ఆదివారం అర్ధరాత్రి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. 2017కు వీడ్కోలు చెప్పి 2018కి ఘన స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కొత్త వసంతంలో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.

పరీక్షల్లో నెగ్గినా.. విధిలో ఓడాడు

యువకుడి విషాదగాథ

- గ్రూప్–2 పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థి మరణశాసనం
- రైలు కిందపడి బలవన్మరణం
- మిర్యాలగూడలో ఘటన



శ్రీనివాసరెడ్డి (ఫైల్)

- వివరాలు మెయిన్‌లో

మినీ FOCUS పట్టాలెక్కని పల్లె ప్రగతి

- వివరాలు 11లో

కస్తూరిబాలో ‘కొత్త’ మెనూ

- రోజూ గుడ్డు, నెయ్యితో భోజనం
- నెలలో 4 సార్లు చికెన్, 2 సార్లు మటన్
- నేటినుంచి అమలు
- 18కేజీబీవీల్లోని విద్యార్థినులకు ప్రయోజనం



కస్తూరిబా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు పోషక విలువలు కలిగిన భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కొత్త సంవత్సరం కానుకగా సోమవారం నుంచి నూతన మెనూ అమలు చేయనుంది.రోజూ గుడ్డు, నెయ్యితో భోజనం,నెలలో నాలుగు సార్లు చికెన్, రెండు సా ర్లు మటన్ ఇవ్వనున్నారు. దీంతో జిల్లాలోని 18 కేజీబీవీ ల్లోని 2,975మంది విద్యార్థినులకు లబ్ధి చేకూరనుంది

.- సూర్యాపేట టౌన్/ నాగారం - వివరాలు 16లో



పది పరీక్షలకు కసరత్తు

- పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు సన్నాహాలు
- జిల్లాలో 61 కేంద్రాల ఏర్పాటుకుప్రతిపాదనలు
- మూడు కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు యోచన
- మౌలికవసతుల కల్పనపై విద్యాశాఖ దృష్టి
- జిల్లాలో మొత్తం 337 జెడ్పీ హైస్కూళ్లు
- పరీక్షలు రాయనున్న విద్యార్థులు 13,441 మంది

- నాగారం(తుంగతుర్తి) -10లో

2018 Happy New Year సూర్యాపేట జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

జాతీయ స్థాయిలో మూడో స్థానం



కోచ్ సత్యనారాయణతో మహేశ్వరి

నడిగూడెం(కోదాడ) : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కోల్ల మహేశ్వరి గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు కోయంబత్తూరులో నిర్వహించిన జాతీయ స్థాయి టెన్నీకాయిట్‌లో ప్రతిభ చూపి, మూడో స్థానం దక్కించుకున్నది. ఈ సందర్భంగా ఆది వారం ఆ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారిణిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ సాయి ఈశ్వరి, కోచ్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

సూర్యాపేట : 'తెలంగాణ తల్లీ జర నువ్వయినా చెప్పు కేసీఆర్‌కు టీచర్ ఉద్యోగాలు ఇవ్వమని' అంటూ ఆదివారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 1998 డీఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తప్పక టీచర్ ఉద్యోగాలు ఇచ్చి ఆదుకుంటారన్న దృఢ విశ్వాసం ఉన్నప్పటికీ తీవ్ర జాప్యం కారణంగా పలువురు డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు సంఘర్షణకు గురై గుండెపోటుతో మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రఘురామరాజు, రాష్ట్ర కార్యదర్శి వివి.ప్రసాదరావు, లక్ష్మణ్‌రావు, బి.కుమార్‌గౌడ్, దంతాల రాంబాబు, జి.లక్ష్మయ్య, సముద్రయ్య, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, ఇంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, రమణ, అమృతారెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న 1998డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు

జిల్లా ప్రజలకు ప్రముఖుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

నల్లగొండ : నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆశయాలతో, లక్ష్యాలను సాధించి, సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని విద్యుత్ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో రైతుల కళ్లలో వెలుగులు నింపాలని వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

అగ్రగామిగా నిలవాలని..

నూతన సంవత్సరం 2018లో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలందరు సుఖశాంతులతో జీవించాలని.. నల్లగొండ జిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని కోరుకుంటూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, జెడ్పీ చైర్మన్ బాలూనాయక్, సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఇంజం నర్సిరెడ్డి తదితరులు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

జీవనభృతి కల్పించాలి


సమావేశంలో పాల్గొన్న బహుజన పూజారులు

తుంగతుర్తి : గ్రామ పూజారులకు, సాధువులకు జీవనభృతి కల్పించాలని పూజారుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు శీలం హరిత ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జరిగిన బహుజన పూజారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేవాలయం వద్ద నిష్ఠ, విశిష్ఠత, భక్తితో ఉండే పూజారులకు ధూప,దీప నైవేద్యాలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించాలని కోరారు. గ్రామ పూజారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. బ్రాహ్మణులతో సమానంగా పూజారులకు సాధువులకు గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకురాళ్లు డికొండ భద్రమ్మ, విజయ, మల్లేష్, అరుణ, నాగమ్మ, లలిత, వెంకటమ్మ, భిక్షం, వీరమల్లు, యాదయ్య, జయమ్మ, భారతమ్మ, పిచ్చమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పహిల్వాన్‌పురంలో మళ్లీ హైనాల దాడులు

ఆందోళన చెందుతున్న రైతులు


మృతిచెందిన దూడ

వలిగొండ (భువనగిరి) : మండలం పహిల్వాన్‌పురం గ్రామంలో మళ్లీ గేదె, దూడలపై హైనాల దాడులు మొదలయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతేడాది గ్రామంతోపాటు సమీపంలోని రెడ్లరేపాకలో సైతం పలువురు రైతులకు చెందిన గేదె, దూడలపై హైనాలు దాడులు చేసి వాటి మృతికి కారణమయ్యాయి. రెండు నెలల క్రితం గ్రామంలో వనగంటి సత్యనారాయణ, ముడుపు రాంరెడ్డి, గుర్రం యాదిరెడ్డి బావుల వద్ద కట్టేసి ఉన్న గేదె, దూడలపై రాత్రి సమయాల్లో దాడులు జరిపాయి. తాజాగా శనివారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన రాగీరు యాదయ్య బావి వద్ద కట్టేసి ఉన్న గేదెదూడపై హైనా దాడి చేయడంతో మృతిచెందింది. గతంలో గ్రామంలో జరిగిన సంఘటన దృష్ట్యా గ్రామస్తులు రెండు, మూడు రోజులు రాత్రి సమయాల్లో గస్తీలు తిరిగారు. దీంతో సమీప గ్రామమైన రెడ్లరేపాక గ్రామంలో సంఘటన చోటు చేసుకోవడం మొదలయ్యాయి. ఇంత జరుగుతున్నా.. అటవీశాఖ అధికారులు నామమాత్రంగా వచ్చి పరిశీలించి వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు హైనాలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

బొగ్గు లారీల పట్టివేత


పట్టుబడిన లారీ

చౌటుప్పల్ (మునుగోడు) : ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్న రెండు బొగ్గులోడు లారీలను చౌటుప్పల్ ఫారెస్ట్ అధికారులు శనివారం పట్టుకున్నారు. స్థానిక రేంజర్ సత్యనారాయణమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు వద్ద అక్రమంగా కలపను కాల్చి బొగ్గుగా మారుస్తున్నారన్న సమాచారాన్ని గుర్తుతెలియని వ్యక్తులు జిల్లా ఫారెస్టు అధికారి వెంకటేశ్వర్‌రెడ్డికి తెలియజేశారు. ఆయన ఆదేశంలో చౌటుప్పల్ నుంచి వెళ్లిన బృందం వెంబడించగా నార్కట్‌పల్లి వద్ద రెండు లారీలే పట్టుబడ్డాయి. వాటిని చౌటుప్పల్ అటవీ కార్యాలయానికి తరలించారు. లారీల్లోని సరుకు విలువ సుమారుగా రూ.3లక్షల వరకు ఉంటుందని.. సంబంధిత యజమానుల వివరాలు తెలియాల్సి ఉందని రేంజర్ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆటో బోల్తా.. ఐదుగురికి గాయాలు

చింతపల్లి (దేవరకొండ) : అదుపుతప్పి ఆటో బోల్తాపడి ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన హైదరాబాద్–నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన పలువురు మాల్ వెంకటేశ్వరనగర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో ఆటో ఒక్కసారిగా అదుపు తప్పి కిందపడింది. ఐదుగురికి గాయాలయ్యా యి. వీరిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

దాబాలో అగ్ని ప్రమాదం

భువనగిరిఅర్బన్: ప్రమాదవశాత్తు దాబాలో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన భువనగిరి పట్టణ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్ట ణ శివారులో ఉన్న సాయిగణేష్ ఫ్యామిలీ దాబాలో హోటల్ సిబ్బంది వంట గదిలో కట్టెల పొయ్యిని వెలిగించి పక్కకు వెళ్లారు. దీంతో పొయ్యి నుంచి మంటలు వ్యాపించి పక్కనే ఉన్న కావర్లకు అంటుకుని మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన సిబ్బంది వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు దాబా వ ద్దకు చేరుకుని మంటలు ఆర్పివేశారు.

రెండు వాహనాలు ఢీ.. ఐదుగురికి గాయాలు

యాదగిరిగుట్ట: హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 5గురికి గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూర్ స్టేజీ వద్ద వరంగల్ నుంచి హైదరాబాద్‌లోని చిలకలగూడకు వెళ్తున్న హోమిని వాహనం, హైదరాబాద్ నుంచి ఆలేరు వైపునకు వెళ్తున్న తుఫాన్ వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో హోమిని వాహనంలో ఉన్న రహీలా, ఇర్ఫాన్, అకాస్‌లతో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి


రమేశ్‌గౌడ్ మృతదేహం

కొండమల్లేపల్లి (దేవరకొండ) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. డిండి మండలం కందుకూర్‌కు చెందిన కుంభం రమేశ్‌గౌడ్(34) దేవరకొండ పట్టణంలోని ఓ మెడికల్ షాపులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై కందుకూరు నుంచి దేవరకొండకు వస్తుండగా.. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం మండల పరిధిలోని ఖాదర్ కాలేజీ సమీపంలో ఢీకొట్టింది. దీంతో రమేశ్‌గౌడ్‌కు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. రమేష్‌గౌడ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సర్దార్ తెలిపారు. రమేష్‌గౌడ్ కుటుంబాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి పరామర్శించారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తి దుర్మరణం

తిప్పర్తి : అదుపుతప్పి బైక్ పైనుంచి కిందపడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన శనివారం రాత్రి మండలంలోని తిప్పలమ్మగూడెం సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామానికి చెందిన ఫణీందర్ సాయి(21) పనినిమిత్తం తిప్పర్తికి బైక్ వచ్చి తిరిగి వెళ్తుండగా తిప్పలమ్మగూడెం నుంచి గంగన్నపాలెం వెళ్లే రోడ్డులో కల్వర్టు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆ రోడ్డు గుండా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో క్షతగాత్రుడ్ని ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరు..


నాగరాజు

వలిగొండ (భువనగిరి) : చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని మల్లేపల్లిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. మల్లేపల్లిలోని రాయికుంట చెరువులో చేపలు పట్టడానికి కృష్ణా జిల్లా చిన్నతాటి నారపల్లిపాలెం గ్రామానికి చెందిన తిరుమని నాగరాజు(46) శనివారం వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. తోటి మత్స్యకార్మికులు అతడి కోసం వెతకగా నీటిలో మృతదేహం లభ్యమైంది. నాగరాజుకు కుమారుడు ముత్యాలరాజు ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఇద్రిస్‌అలీ కేసు నమోదు చేసుకుని.. మృతదేహాన్ని రామన్నపేట ఏరియా వైద్యశాలకు తరలించారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి


మృతిచెందిన యాదయ్య

బీబీనగర్ (భువనగిరి) : తాటి చెట్టు పైనుంచి కిందపడి గీత కార్మికుడు మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని కొండమడుగు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మేకల యాదయ్య (60) రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం కల్లు గీసేందుకు వెళ్లాడు. తాటి చెట్టు ఎక్కుతుండగా.. మోకుజారి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ నవీన్‌కుమార్

చౌటుప్పల్ (మునుగోడు) : మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన జిల్లేడుచెల్క పరిధిలో ఆదివారం గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. సుమారుగా 35 సంవత్సరాలు వయస్సు ఉన్న యువకుడి మృతదేహం గ్రామ సమీపంలోని కంపచెట్లల్లో పడి ఉంది. అక్కడ ఎలాంటి ఆధారాలు లభించలేదు. ప్యాంటు సగానికి విప్పి ఉండడాన్ని పరిశీలిస్తే బహిర్భూమికి వెళ్లిన సమయంలో గుండెపోటుకు గురై మృతిచెంది ఉంటాడని పలువురు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ రామోజు రమేష్, సీఐ నవీన్‌కుమార్, సర్పంచ్ సుర్వి మల్లేష్ సందర్శించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

నల్లగొండ / గుంటూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.2°/14.2°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

- ఉ.06.30 గుడ్ మార్నింగ్
- ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
- ఉ.08.30 న్యూస్ ఫీచర్
- ఉ.09.00 రీజనల్ న్యూస్
- ఉ.09.30 బతుకు చిత్రం
- ఉ.10.30 జనపథం
- ఉ.11.30 న్యూస్ ఫీచర్
- మ.02.30 డాక్టర్స్ టైమ్
- సా.04.30 మార్గం
- సా.05.00 స్పీడ్ న్యూస్
- సా.05.30 ఉర్దూ న్యూస్
- సా.06.00 రీజనల్ న్యూస్
- రా.07.30 పొలిటికల్ కారిడార్
- రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
- రా.09.00 న్యూస్ 360
- రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
- రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
- ఉ.07.00 అమ్మోరు తల్లి
- ఉ.09.30 ఉలవచారు బిర్యాని
- మ.12.00 గ్యాంగ్ లీడర్
- మ.03.00 చెప్పవే చిరుగాలి
- రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
- ఉ.09.45 మినియన్స్
- ఉ.11.30 జురాసిక్ పార్క్
- మ.01.30 ద జంగిల్ బుక్
- మ.03.20 స్పెక్టర్
- రా.09.00 ద రివెనెంట్



హెచ్‌బీవో
- ఉ.06.00 ట్రెసర్స్
- ఉ.07.27 స్టోర్క్స్
- ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
- సా.06.59 మీట్ ద ఫాకర్స్
- రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
- ఉ.06.32 జూమ్
- ఉ.08.13 ద క్రూడ్స్
- ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
- మ.01.46 ఫైండింగ్ డోరీ
- రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
- ఉ.07.00 ఆనంద్
- ఉ.09.00 డాన్
- మ.12.00 ఖుషి
- సా.06.00 భలే భలే మగాడివోయ్
- రా.09.00 మాస్



జీ సినిమా
- ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
- మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
- మ.03.20 వివాహ్
- రా.09.00 బాఘీ
- రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



వరిలో నీటి యాజమాన్యం

కోదాడరూరల్



వరిసాగులో నీటి యాజమాన్యం చాలా కీలకం. అవగాహనతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకోవచ్చు. అవసరానికి మించి నీటిని వినియోగించడం ద్వారా నీరు వృథా కావడంతో పాటు దిగుబడులూ తగ్గుతున్నాయి. ఏ దశకు ఎంత నీరు అవసరమో అంతే నీటిని ఇవ్వాలని అంటున్నారు.. కోదాడ ఏడీఏ ఎల్లయ్య. ఆయా దశల్లో నీటి యాజమాన్య పద్ధతులను వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

వరి నాటు వేసే ముందుగానే పశువుల ఎరువు వేసి కలిపి దున్నుకోవాలి. దానిలో 5–10 సెంటీమీటర్ల లోతులో నీరు ఉండేవిధంగా ఉంచి దున్నుకోవాలి. పచ్చిరొట్ట పైరు వేసుకున్న వారు కూడా దానిని భూమిలో కలిసే విధంగా దున్నాలి. సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల భూమి కూడా నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెంచుకుంటుంది. పొలాన్ని దమ్ము చేసిన తర్వాత నాలుగు మూలలు సమానంగా నీరు నిలిచేవిధంగా ఉంచి గొర్రు తోలి నాటు వేయాలి. భూమిని బాగా దున్ని దమ్ముచేసి చదును చేస్తే నీరు పోషకాల వినియోగ సామర్థ్యం పెరుగతుంది. కలుపు నివారణ కూడా తగ్గతుంది.



నాటు వేసేటప్పుడు, ఆ తర్వాత..

నాటు వేసేటపుడు పొలంలో పలచగా అంటే 2 సెంటీ మీటర్లు నీరు ఉండేవిధంగా చూసుకోవాలి. దీని వల్ల నారును సరైన లోతులో నాటేందుకు వీలుంటుంది. నీరు ఎక్కువగా ఉంచి నాటు వేయడం ద్వారా నారు ఎక్కువ లోతులో నాటడం వల్ల పిలకలు తక్కువగా వస్తాయి. నాట్లు పూర్తయిన తర్వాత నాలుగైదు రోజుల వరకు 5సెంటీమీటర్ల లోతున నీరు నిల్వ చేయాలి. ఇలా చేయడం ద్వారా వరి పిలకలు గాలికి వాలి తేలిపోవు. భూమిలో నిటారుగా ఉండి కొత్త వేర్లతో తొందరగా ఏనుకుంటాయి. కలుపు కూడా తక్కువగా పుడుతుంది. నీరు ఉండడం వల్ల కొంగలు వంటి పక్షులు కూడా పంటపై వాలవు.

పిలక దశలో..

నాట్లు వేసిన తర్వాత వారం రోజుల్లో మొక్కలు పూర్తిగా ఏనుకుంటాయి. వరి వేసిన రకాన్ని బట్టి మొక్కలు 20 నుంచి 35 రోజుల వరకు పిలకలు వస్తాయి. ఈ సమయంలో పొలంలో నీరు పలచగా అంటే రెండు సెంటీమీటర్లు మాత్రమే ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సమయంలో నీరు ఎక్కువైతే పిలక అంకురాలు నీటిలో మునిగి పిలకలు రావడానికి వీలుండదు.



ఎల్లయ్య, ఏడీఏ, కోదాడ

పిలక దశలో పైపాటుగా యూరియా వేసేటప్పుడు చేలో తక్కువగా మాత్రమే నీరు ఉండే విధంగా చూసుకోవాలి. యూరియా వేసిన రెండు రోజుల తర్వాత నీటిని పెట్టుకోవాలి. కొద్దిమంది రైతులు యూరియా వేసే సమయంలో పొలం నిండా నీరు పెట్టి యూరియా వేస్తుంటారు ఇలా చేయడం ద్వారా వేసిన ఎరువులు వృథా అవుతాయి. బరువు నేలల్లో నాట్లు వేసిన 45 రోజుల తర్వాత సుమారు రెండు రోజుల పాటు పంటలను ఆరబెట్టాలి. ఆ తర్వాత కొత్తనీరు పెట్టాలి. దీనివల్ల వెన్నువేయని పిలకలు తగ్గి వేరువ్యవస్థకు కావాల్సినంత ఆక్సిజన్ లభించి మొక్కలు మంచిగా పెరుగుతాయి. చిరుపొట్ట దశ నుంచి గింజ గట్టిపడే వరకు పొలంలో 5 సెంటీమీటర్లు లోతు తగ్గకుండా నీరు ఉండే విధంగా చూసుకోవాలి. ఈ సమయంలో నీటి సమస్య ఏర్పడితే పంట తాలుగా మారే అవకాశం ఉంటుంది. కోతకు 10 రోజుల ముందు నుంచి నీటిని నెమ్మదిగా తగ్గించాలి.

నీటి నిల్వ పెంచాలంటే..

పొలంలో నీరు వృథా కాకుండా ఉండాలంటే తేలిక నేలల్లో ముందుగా చెరువు మట్టిని తోలి, పచ్చిరొట్టె ఎరువు వేసి పొలాన్ని బాగా దున్ని చదును చేయాలి. ముందుగా నీరు పెట్టి నాలుగైదు సార్లు దమ్ముచేయాలి. ఇలా చేయడం వల్ల నీరు వృథాగా భూమిలోకి ఇంకదు. వరిలో నీరు ఎక్కువగా ఎండడం వల్ల వేసిన యూరియా వృథాగా పోతుంది. కాబట్టి చేలో ఎప్పుడూ 5 సెంటీ మీటర్ల కంటే ఎక్కువ నీరు అవసరం ఉండదు. పంట అవసరాన్ని బట్టి రోజువిడిచి రోజు నీరుపెట్టాలి. ఎరువులు పూర్తిస్థాయిలో వినియోగం కావాలన్నా, పిలకలు అధికంగా వచ్చి దిగుబడి పెరగాలన్నా సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాల్సిందే.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.167	రూ.189

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

నూతన కార్యవర్గం ఎన్నిక

భానుపురి(సూర్యాపేట) : సూర్యాపేట వాసవీ క్లబ్ 23వ అధ్యక్షుడిగా పి.ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా బి.నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా బచ్చు శ్రీనివాస్‌లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐఈసీ ఆఫీసర్లు శింగిరికొండ రవీందర్, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

భానుపురి(సూర్యాపేట) : అవినీతి ఆరోపణలతో పాటు రికార్డులను మాయం చేసేందుకు ప్రయత్నించి అరెస్టు అయిన తూనికలు, కొలతల అధికారులతో పాటు అవినీతికి పాల్పడుతున్న ఫుడ్, డ్రగ్ శాఖల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంచాలతో డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న అధికారులు ప్రజలకు అందుకున్న ఆహార పదార్థాలను తనిఖీ చేయడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాండ్లపల్లి మనోహర్, కోల సైదులు, అల్లి వీరన్న, ఉప్పుల సందీప్, శిగ వెంకన్న, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

7న జిల్లా కమిటీ ఎన్నిక

భానుపురి(సూర్యాపేట) : ఈనెల 7న స్థానిక మార్కెట్ గెస్ట్ హౌజ్‌లో ఆలిండియా బంజారా సేవాసంఘం జిల్లా పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోనున్నట్లు ఆలిండియా బంజారా సేవాసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బానోతు లచ్చిరాం నాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక గాంధీపార్కులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం హరిసింగ్ నాయక్, భగవాన్‌సింగ్, బాలాజీ, అజయ్, భాస్కర్, నాగు, వెంకన్న, నరినాయక్, మంగ్తానాయక్, చత్రు, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 6,12వ పేజీలో

ఉదయం కోదండరాముడు.. రాత్రి వేంకటేశ్వరుడిగా..


కోదండరాముడి అలంకరణలో స్వామి వారి ఊరేగింపు


స్వామి వారి దర్శనానికి బాలాలయంలో బారులుదీరిన భక్తులు

బాలాలయంలో ఊరేగిన శ్రీలక్ష్మీనరసింహుడు

- యాదాద్రిలో మూడో రోజూ కొనసాగిన అధ్యయనోత్సవాలు


భక్తులతో నిండిన క్యూ లైన్లు


ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ

యాదగిరికొండ(ఆలేరు):

యాదాద్రి శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడో రోజు స్వామివారు ఉదయం కోదండరాముడు, రాత్రి ఏడు కొండల వేంకటేశ్వరస్వామిగా అలంకరణలో ఊరేగాడు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి, అమ్మ వార్లను ఎన్నడూ లేని విధంగా తోమాలలు, వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అలాగే ఉదయం నిత్యకైంకర్యాలు, ఆరాధన వంటి పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మ వార్లను అలంకార సేవలో అధిష్టింపజేసి ఊరేగించారు. శ్రీరాముడి రాక్షస సంహారం, వనవాసం, రావణాసుర రాక్షస సంహారం వంటి విశేషాలను భక్తులకు తెలియజే శారు. అలాగే రాత్రి అలంకారం ఏడుకొండలవాడి లీలా విన్యాసాలను భభక్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు రాఘవాచార్యులు, ఆలయ ప్రధా నార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కారం పూడి నరసింహాచార్యులు ఆలయ అధికారులు దోర్బల భాస్కరశర్మ, రఘు, సింహాచార్యులు, బాలాజీ తదితరు లు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఆదివారం కేంద్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు శ్రీరాములు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కమిషనర్ రామకృష్ణ వేర్వేరుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు. అనంతరం అర్చకు లు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు అనం తరం దేవస్థానం అధికారులు శ్రీరాములకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో ఆలయ ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, సురేంద్రాచార్యులు, గట్టు యాదగిరిస్వామి, కాండూరి వెంక టాచార్యులు, ఆలయ అధికారులు దోర్బల భాస్కరశర్మ, సంగ్ర మల్లేష్, రఘు, బాలాజీ, సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీరాములుకు వినతిపత్రం అందజేస్తున్న ఆలయ ఉద్యోగులు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి


ప్రచారం నిర్వహిస్తున్న బూడిద భిక్షమయ్యగౌడ్

తుర్కపల్లి(ఆలేరు): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్ష మయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు, అద నంగా మరోగది నిర్మాణం, మహిళలకు వడ్డీలేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. కార్యక్రమం లో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సత్యనారాయణ, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎంపీటీసీలు బద్దునాయక్, యేశబోయిన రాజయ్య, నాయకులు ఎలగల రాజయ్య, బోరెడ్డి హన్మంత్‌రెడ్డి, కూకుట్ల వెంకటేశ్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, బిచ్చునాయక్, బోరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఐనాల మహేందర్‌రెడ్డి, వంగరాజిరెడ్డి, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి


విద్యార్థులను అభినందిస్తున్న కందాళ పాపిరెడ్డి

నకిరేకల్ : ఆత్మరక్షణకు విద్యార్థులు కరాటే తప్పనిసరిగా నేర్చు కోవాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాళ పాపిరెడ్డి అన్నారు. స్థానిక ఏవీఎం ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి బెల్ట్ ఎగ్జామ్ పోటీల్లో ఆయన విద్యార్థు లకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. కార్యక్రమం లో నకిరేకల్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అంతటి సోములుగౌడ్, మాస్టర్‌లు సయ్యద్, నాగార్జున, రామకృష్ణ, రామలింగం, అలియా, ఆసి ఫ్, భవానీ, చెన్నకేశవ్ తదితరులు ఉన్నారు.

శిశుగృహ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ

కలెక్టర్ ఉప్పల్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ

నల్లగొండలోని శిశు గృహ చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు నల్లగొండ కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. శనివారం శిశుగృహను సందర్శించిన ఆయన వైద్యులు, నర్సులు, సిబ్బందితో సమావేశమ య్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. శిశుగృహ పిల్లల ఆరోగ్య విష యంలో ఇప్పుడున్న పరిస్థితులకు దీటుగా మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రధానంగా శానిటేషన్ సౌకర్యం కల్పించడం తోపాటు, గదుల్లో పిల్లలు తట్టుకునే విధంగా నిర్ణీత ఉష్ణోగ్రతలు ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న నర్సులకు రొటేషన్ పద్ధ తిలో శిశుగృహ డ్యూటీలు వేస్తామని, ప్రైవేట్ వైద్యుల సహకారం కూడా తీసుకుం టామని చెప్పారు. పుట్టగానే పిల్లలకు తల్లిముర్రుపాలు ఇవ్వకుండా శిశుగృహలో వదిలేయడం మంచిదికాదన్నారు. శిశుగృహలో చిన్నారల మృతిపై జేసీ విచారణ నివేదిక సమర్పించారని తెలిపారు. పిల్లల మృతికి అనేక కారణాలు ఉన్నాయని.. టెట్రాపాల ప్యాకెట్ల వాడొద్దని ఆదేశించామని అన్నారు. సమావేశంలో మహి ళా కోఆర్డినేటర్ మాలె శరణ్యారెడ్డి, అధికారులు పుష్పలత, నర్సింగరావు, దామోర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు రావుల నవీన్ ఎంపిక

రామన్నపేట (నకిరేకల్) : ఈనెల 2 నుంచి న్యూఢిల్లీలో జరిగే అండర్ –19 జాతీయస్థాయి నెట్‌బాల్‌పోటీలకు మునిపంపుల గ్రామానికి చెందిన రావుల నవీన్ ఎంపికయ్యాడు. రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ద్వితీయ సంవత్సరం చదవుతున్న నవీన్ ఇటీవల వరంగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రాతినిథ్యం వహించాడు. అత్యుత్తమ ప్రదర్శనతో నవీన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రావుల నవీన్‌ను స్థానిక ఎంపీటీసీ కన్నె కంటి వెంకటేశ్వరావు సత్కరించారు. ఆయన వెంట కట్కూరి భిక్షపతి, బూడిద కిరణ్, సద్దల మహేష్, రావుల మత్స్యగిరి ఉన్నారు.


నవీన్‌ను సన్మానిస్తున్న ఎంపీటీసీ, గ్రామస్తులు

జాతీయస్థాయి జూడో పోటీలకు భావనశ్రీ..


భావనశ్రీని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బీబీనగర్(భువనగిరి) : బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని సాయి మోహిత్ మెమోరియల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని భావనశ్రీ అండర్ 14– 23 కేజీ విభాగం జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైంది. జనవరి 2నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి జూడో పోటీల్లో ఆమె పాల్గొననున్నట్లు జూడో కోచ్ పర్వేజ్ ఆదివారం తెలిపారు. విద్యార్థిని ఆదివారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఖేల్

2018 Happy New Year సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

భానుపురి(సూర్యాపేట) : దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహం కింద ఇస్తున్న రూ.50 వేలను రూ.లక్షకు సీఎం కేసీఆర్ పెంచడాన్ని హర్షిస్తూ తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి ఆదివారం పాలాభిషేకం చేశారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొంగల మధు, మల్లారెడ్డి, ప్రభాకర్, కరుణాకర్, నాగరాజు, శంకర్, రమేష్, రాజశేఖర్, వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తాటి, ఈత చెట్ల పన్ను రద్దు హర్షణీయం

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : తెలంగాణ ప్రభుత్వం తాటి, ఈత చెట్ల పన్ను రద్దుచేయడం హర్షణీయమని ఎంపీపీ కసగాని లక్ష్మి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల గీతకార్మికులంతా కలిసి సీఎం కేసీఆర్, మంత్రులు జగదీశ్‌రెడ్డి, పద్మారావుగౌడ్‌ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిలకత్తుల పూలమ్మ, గట్టికల్లు ఎంపీటీసీ మడ్డి విజయ్‌కుమార్, మడ్డి వెంకన్న, గునగంటి రమేష్, బ్రహ్మం, సోమయ్య, కట్ల గోవర్ధన్, గుండు లింగయ్య, బట్టిపెల్లి వెంకట్రాములు తదితరులు ఉన్నారు.


పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ, గీతకార్మికులు

రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక


కొల్లు రామతులసి

కోదాడఅర్బన్ : ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా సంక్షేమ సంఘం అందించే సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డుకు కోదాడ పట్టణానికి చెందిన ఉపాధ్యాయురాలు కొల్లు రామతులసి ఎంపికైనట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవ, విద్యాభివృద్ధి, హరితహారం, అక్షరాస్యత పెంపు కార్యక్రమాల్లో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. రామతులసి ప్రస్తుతం అనంతగిరి ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. జనవరి 3వ తేదీన హన్మకొండలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్యల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు ఆమెకు ఈ అవార్డును అందజేయనున్నారు.

జాతీయ ప్రార్థన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పాస్టర్లు

పెన్‌పహాడ్(సూర్యాపేట): ఈ నెల 5వ తేదీన సికింద్రాబాద్‌లో నిర్వహించే జాతీయ ప్రార్థన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెవ. దుర్గం ప్రభాకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రార్థన దినోత్సవ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్స్ పెలోషిప్ మండల అధ్యక్షుడు బొక్క ఏలియారాజు, సహాయ కార్యదర్శి ఆర్. రవికుమార్, ప్రశాంత్, రమేష్, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.



పాడికి ఆసరాగా!

ప్రయోజనం

- పాడి పశువు బీమా.. రైతుకు ధీమా
- ప్రీమియంలో రైతు వాటా 20శాతమే..
- సంవత్సరంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు
- ఒక రైతు గరిష్టంగా ఐదు పశువులకు బీమా చేసుకునే అవకాశం

ఆలేరు :

సాగు బండి సాఫీగా సాగాలంటే పశువులు ఉండాల్సిందే. వర్షాభావ పరిస్థితుల్లో రైతుకు వెన్నుదన్నుగా నిలిచేది పాడి పరిశ్రమే. అలాంటి పాడి పరిశ్రమపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. పాడి పశువులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టాయి. ఇందుకు సంబంధించి కొత్తగా మార్గదర్శకాలను జారీ చేశాయి. మారిన నిబంధనలతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడకుండా 80శాతం బీమా ప్రీమియాన్ని సర్కారే భరిస్తుంది. ఇందులో 50 శాతం వాటా కేంద్ర ప్రభుత్వానిది, 30 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. రైతు 20శాతం

రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, పాముకాటు, విద్యుదాఘాతాలు, సీజనల్ వ్యాధుల బారిన పడి పశువులకు బీమా వర్తిస్తుంది. పశువు చనిపోయిన వెంటనే రైతులు స్థానిక పశువైద్యాధికారికి తెలియజేయాలి. బీమా

రైతుల ఖాతాల్లోకే..

కంపెనీకి సమాచారమందించి వారి ప్రతినిధుల సమక్షం లోనే పశువైద్యాధికారి పోస్టుమార్టం జరుపుతారు. ప్రమాదం వల్లే పశువు మృతిచెందినట్లు తేలితే వెంటనే రైతు బ్యాంకు ఖాతాలో పరిహారాన్ని జమచేస్తారు. చెల్లించిన ప్రీమియాన్ని బట్టి రూ.10 వేల నుంచి రూ.60వేల వరకు బాధిత రైతులు బీమా సొమ్ము పొందవచ్చు.

ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. పశువులకు ఒక సంవత్సరం లేదా 2 సంవత్సరాల వరకు బీమా చేయించుకోవచ్చు. ఈ పథకం దేశవాళి, సంకరజాతి, పాలిచ్చే అన్ని జాతుల ఆవులు, గేదెలకు వర్తిస్తుంది. పశువుకు బీమా చెల్లించిన 15 రోజుల నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. ఇప్పటి వరకు రూ.60వేలు విలువ చేసే గేదెకు లేదా ఆవుకు బీమా చేయాలంటే రూ.2,500 వరకు ప్రీమియం చెల్లించాల్సి వచ్చేది. ఈ ఏడాది రూ.630 చెల్లిస్తే చాలు. ఒక వేళ బీమా చేసిన పాడి పశువు చనిపోతే రూ.60 వేల వరకు పరిహారం పొందవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఐదు పశువుల వరకు పరిమితి

గతంలో ఒక కుటుంబంలో ఒక్క పశువుకు మాత్రమే బీమా వర్తించేది. ఒకపాడి రైతు ఐదు పశువుల వరకు బీమా చేయించవచ్చు. బీమా చెల్లించిన 15 రోజుల్లో పశువు మృతిచెందితే బీమా వర్తించదు. ప్రమాదం, వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాల ద్వారా మరణించిన వాటికే బీమా వర్తిస్తుంది. అయితే బీమా ప్రీమియం చెల్లించిన ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా సంబంధిత పశువైద్యాధికారి సమక్షంలో వేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా అనుకోకుండా బీమా చేసిన పశువును అమ్ముకోవాల్సి వస్తే రూ.50 తీసుకొని కొనుగోలు చేసిన వ్యక్తిపేరిట పాలసీని బదలాయింపు చేస్తారు.

పశుబజార్ వెబ్‌సైట్ ప్రారంభం

పశువులు అమ్మాలనుకునే వారు, కొనాలనుకునే వారికి పశుసంవర్ధక శాఖ ఇటీవలే పశుబజార్ వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఈ వెబ్‌సైట్ ద్వారా అమ్మకాలు, కొనుగోళ్లు జరుపవచ్చు. దళారుల ప్రమేయం ఉండదు. పశువులు, గొర్రెలు అమ్మలనుకునే వారు తమ పూర్తి వివరాలతో పాటు చిత్రాలను నెట్‌లో పశుబజార్ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తే కొనేవారు వాటి వివరాల ఆధారంగా లావాదేవీలు జరుపుతారు. నమోదు వివరాలు 30 రోజులకు మాత్రమే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే ఈ వెబ్‌సైట్‌పై అవగాహన కల్పించాల్సి ఉంది.

ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు.



పశువుల బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి పరిమిత గడువు లేదు. సంవత్సరంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. బీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దొంగతనాలకు గురైన పశువులకు బీమా వర్తించదు.ఆర్థిక నష్టాన్ని బీమా ద్వారా పూడ్చుకోవచ్చు.

- శ్యాంసుందర్, పశువైద్యాధికారి, ఆలేరు

ఇక.. స్మార్ట్ ఫ

- త్వరలో అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు, సూపర్‌వైజర్లకు ట్యాబ్‌లు
- పౌష్టికాహారం పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు చర్యలు
- పిల్లల బరువు, మహిళల్లో రక్తహీనతను నివారించడమే లక్ష్యం



మిర్యాలగూడ టౌన్ :

సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం సరిగా అందుతున్నది.. లేనిది పర్యవేక్షించేందుకు 'జాతీయ పౌష్టికాహార మిషన్'ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు, ఆశవర్కర్లు అందిస్తున్న సేవలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించేందుకు టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, సూపర్‌వైజర్లకు కంప్యూటర్లు, ట్యాబ్‌లను అందించేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపడుతుంది. ప్రతి అంగన్‌వాడీ టీచర్ కేంద్రాలకు సంబంధించిన పౌష్టికాహారం వివరాలను ఎప్పటికప్పుడు స్మార్ట్ ఫోన్లలో నమోదు చేసే విధంగా ప్రణాళికను తయారు చేస్తున్నారు. దీంతో పౌష్టికాహారం పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. త్వరలోనే ఈ విధానం అమలు చేసేందుకు యంత్రాంగం సిద్ధమవుతోంది.

సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షణ

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పిలలకు పౌష్టికాహారాన్ని అందించి వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మంత్రి మండలి ఇటీవల జాతీయ పౌష్టికాహార మిషన్ ఏర్పాటుకు ఆమోద ముద్రవేసింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార పంపిణీని పర్యవేక్షించి, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించనున్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, సూపర్‌వైజర్లకు ట్యాబ్‌లు, కంప్యూటర్లు అందించేందుకు చర్యలను చేపట్టింది. అంగన్‌వాడీ టీచర్లకు అందించే స్మార్ట్‌ఫోన్లల్లో ప్రతి నెల చిన్నారుల

ఉమ్మడి జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు



య

బరువు, ఎత్తును

చర్యలపై తల్లిదం

నూతనోత్సాహం

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

నూతన

జరుపుకు

శుభాకా

ముందు



భువనగిరి : కళాశాలలో విద్యార్థినుల స్టెప్పులు



సూర్యాపేట : కేక్ కట్ చేస్తున్న కళాశాల విద్యార్థినులు



నల్లగొండ : ముగ్గు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్న మహిళ




నకిరేకల్ : తన నివాసంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ : కేరిం

...ర్క్!







...తం వేసి పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన ...ద్రులకు సమాచారం అందించనున్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పథకాలను సక్రమంగా అందుతున్నాయా? లేదా తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం వాడుతున్నారు. చిన్నారులు, బాలింతలకు గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను కూడా ఎప్పటికప్పుడు స్మార్ట్ ఫోన్లల్లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయనున్నారు.

పౌష్టికాహారలోపం నియంత్రణే లక్ష్యం

చిన్నారులు, గర్భిణుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నది. ఇటీవల తక్కువ బరువు ఉన్న పిల్లలు జన్మించడం, రక్తహీనతతో బాధపడుతున్న మహిళల సంఖ్య పెరిగిపోతుంది. దీంతో కేంద్ర మంత్రిమండలి జాతీయ పౌష్టికాహారం మిషన్ ద్వారా 2020 నాటికి తక్కువ బరువు ఉన్న శిశు జననాల రేటును 2శాతం, మహిళలు, కౌమర బాలికల్లో రక్తహీనతను 3శాతం తగ్గించాలనే లక్ష్యంతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పౌష్టికాహారం సరఫరాలో లోపాలను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కేంద్రం ప్రత్యేక దృష్టిని సారించింది.





...వత్సర వేడుకలను ఉమ్మడి జిల్లా ప్రజలు ఆదివారం రాత్రి ఘనంగా ...కున్నారు. ఈ సందర్భంగా యువతీయువకులు కేక్ కట్‌చేసి న్యూ ఇయర్ ...లు తెలుపుకున్నారు. ఆటాపాటలతో సందడి చేశారు. మహిళలు ఇంటి ... ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.



...తలు కొడుతున్న యువకులు

ఓడీఎఫ్ దిశగా..

- అభివృద్ధి పథంలో ఆచార్యులగూడెం
- గ్రామంలో 98 శాతం మరుగుదొడ్లు, 95 శాతం సీసీ రోడ్ల నిర్మాణం
- 90 శాతంపైగా పక్కా భవనాలు
- ఆదర్శంగా నిలుస్తోన్న పల్లె




ఆచార్యులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం

చిలుకూరు(కోదాడ):

చిలుకూరు మండలంలో చిన్న గ్రామం ఆచార్యుల గూడెం. ఈ ఊరిలో గతంలో అన్నీ సమస్యలే. ఏ వీధికెళ్లినా బురదమయంగా కనిపించేవి. ప్రధాన రహదారి కూడా అధ్వానంగా ఉండేది. తాగునీరు అంతంతే సరఫరా అయ్యేది. కానీ నేడు ఈ గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. ఏ వీధిలో చూసినా సీసీ రోడ్లే. తాగునీరు పుష్కలం. ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోవడంతో గ్రామం అభివృద్ధి చెందుతోంది.



గ్రామంలో ఓ ఇంటి ముందు నిర్మించుకున్న మరుగుదొడ్డి



95 శాతం సీసీ రోడ్లు

ఆచార్యులగూడెం గ్రామస్తులు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడతారు. గ్రామంలో 95 శాతం సీసీ రోడ్లు ఉన్నాయి. ఎంత వర్షం వచ్చినా వీధులు బురదమయం కాకుండా సీసీ రోడ్లు నిర్మించారు. అంతటా డ్రెయినేజీలు నిర్మించారు. ఇంకా 20 శాతం నిర్మించాల్సి ఉంది. తాగునీటి సమస్య లేకుండా పైపు లైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీరు అందించారు.



గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు

స్వచ్ఛగ్రామం దిశగా..

గ్రామస్తులను అధికారులు, ప్రజాప్రతినిధులు చైతన్యం చేయడంతో గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల గ్రామానికి 79 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వీటిలో 49 మంది మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి. 69 నిర్మాణ దశలో పూర్తయ్యాయి. మిగిలిన మరోవారం రోజుల్లో పూర్తవుతాయి. గ్రామంలో రెండు మరుగుదొడ్ల నిర్మాణం చేయిస్తే 100 శాతం పూర్తయిన గ్రామంగా లెక్కల్లోకి ఎక్కుతుంది.

90 శాతం పక్కా ఇళ్లు

గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంతో దాదాపుగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్నారు. మొదటి విడత కింద ఆదర్శ గ్రామంగా ఎంపిక చేశారు. దీంతో నాటి ప్రభుత్వ ప్రోత్సాహంతో గ్రామంలో 90 శాతం ఇళ్లను నిర్మించుకున్నారు. మొత్తం 480 ఇళ్లు ఉండగా ప్రస్తుతం 420 పక్కా ఇళ్లు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తే 100 శాతం డాబా ఇళ్లు అవుతాయి.

చెరువుకు జలకళ

గ్రామంలోని చెరువుకు మిషక్ కాకతీయ పథకంలో భాగంగా రూ. 20 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. దీంతో చెరువుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా జలకళ సంతరించుకుంది. గ్రామంలో బోర్లు, చేతిపంపుల్లో భూగర్భజలాలు పెరిగాయి. గ్రామంలో ఎలాంటి మంచినీటి సమస్య లేదు.

'హరితహారం'లో మొక్కల పెంపకం

ఈ గ్రామం ప్రభుత్వ పథకాల కార్యక్రమాల అమలులో ముందంజలో ఉంటుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కలను రక్షిస్తున్నారు. గ్రామంలో 7500 మొక్కలు నాటగా నేటి వరకు 6 వేల మొక్కలను సంరక్షించారు.

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది. మొదటగా గ్రామ పంచాయతీ నిధులు రూ. 2లక్షలతో పంచాయతీ భవనానికి ప్రహరీ నిర్మించి గేటు ఏర్పాటు చేశాను. ఇప్పటికి గ్రామంలో 95 శాతం సీసీ రోడ్ల నిర్మాణం, 98 శాతం మరుగుదొడ్లు నిర్మించా. ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్ సహకారంతో ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నా. నాలుగేళ్ల కాలంలో గ్రామంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.



- సారెడ్డి వినోదా వీరారెడ్డి, సర్పంచ్, ఆచార్యులగూడెం

‘పది’ పరీక్షలకు కసరత్తు

నాగారం(తుంగతుర్తి) :

పదో తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. గతంలో మాదిరిగానే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించాలని నిర్ణయించింది. సెంటర్ల ఏర్పాటు, మౌలికవసతుల కల్పన తదితర అంశాలతో ప్రభుత్వానికి నివేదిక పంపించింది. ఈ సారి60 కేంద్రాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. రెండు వారాల్లో దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని విద్యాశాఖ అధికారులు అంటున్నారు.

జిల్లాలోని 337 జెడ్పీ ఉన్నత పాఠశాల్లో 13,441 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరు పది పరీక్షలు రాయడానికి సన్నద్ధమవుతున్నారు. గత ఏడాది 60పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈసారి 61 కేంద్రాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టనున్నారు. డెస్క్‌బెంచిలు, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. గత ఏడాది 67.15 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ సారి జిల్లాలో 100శాతం ఉత్తమ ఫలితాల సాధన దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది.

ఈ సారి మూడు చోట్ల సీసీ కెమెరాలు

జిల్లాలో సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నారు. గత ఏడాది జిల్లాలోని నాలుగు.. హుజూర్‌నగర్, నేరేడుచర్ల, చిలుకూరు, తిరుమలగిరి మండల కేంద్రాల్లోని ఒక్కో సెంటర్‌ను సమస్యాత్మకమైందిగా గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సారి హుజూర్‌నగర్ మినహా మిగితా మూడు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే సీసీ కెమెరాల ఏర్పాటుపై చర్యలు చేపట్టనున్నారు.

పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు



జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు కసరత్తు జరగుతోంది. ఈ ఏడాది జిల్లాలో 61పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు విద్యశాఖకు ప్రతిపాదనలు అందజేశాం. మరో రెండు వారాల్లో పరీక్ష కేంద్రాల నిర్వహణపై పూర్తిస్థాయి సమాచారం వస్తుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నాము. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా చర్యలు తీసుకుంటాము.

– వెంకటనర్సమ్మ, డీఈఓ, సూర్యాపేట

ప్రతి ఉద్యోగికి విరమణ సహజం



దయాకర్‌రావును సన్మానిస్తున్న సంఘం నేతలు

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని,ఉద్యోగంలో తను సాధించిన విజయాలే ఉద్యోగికి నిజమైన సన్మానాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు అన్నారు. ఆదివారం మండల పరిధి లోని ఏపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేముగంటి దయాకర్ రావు ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు దయాకర్‌రావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుప్పాల మల్లయ్య, సర్పంచ్ దేవ్‌లీ, ఎంపీటీసీ మల్లీశ్వరి,ఎంపీడీఓ రమేష్,ఎంఈఓ దారాసింగ్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి జితేందర్‌రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల నాయకులు గోపగాని సుధాకర్‌గౌడ్, పన్నాల నర్సయ్య, గోపగాని కాశయ్య, తావుర్యా, నరేందర్‌రెడ్డి , జిల్లా జానయ్య, గోపిరెడ్డి, ప్రతాప్, డేగల క్రిష్ణ, పచ్చిపాల మల్లయ్య, గుండా రమేష్, ఎస్‌ఎంసీ చైర్మన్ రవిగోపాల్ తదితరులు ఉన్నారు.

అర్హులైన వారందరికీ ముద్ర రుణాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న అజీజ్‌పాషా

హుజూర్‌నగర్ : అర్హులైన వారందరికీ ముద్ర రుణాలివ్వాలని ప్రజా, కుల సంఘాల జేఏసీ కన్వీనర్ ఎండి. అజీజ్‌పాషా డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద, చిరు వ్యాపారస్తులకు చేయూతనందించేందుకు ప్రవేశ పెట్టిన ముద్ర రుణాలు అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకోవడం తగదన్నారు. బీసీ, ఎస్టీ, మైనార్టీలకు కార్పొరేషన్ రుణాలందించాలన్నారు. బడ్జెట్‌లో ప్రతి ఏడాది నిధుల కేటాయింపులు చూపుతున్నారే తప్ప ఆచరణలో అమలు కావడం లేదన్నారు. సమావేశంలో మన్సూర్‌అలీ, చింతి ర్యాల నాగయ్య, మందా వెంకటేశ్వర్లు, కస్తాల ముత్తయ్య, ముశం సత్యనారాయణ, రెడపంగు వెంకటేశ్వర్లు, జాలగురవయ్య, కస్తాల శ్రావణ్‌కుమార్, నందిగామ ముక్కంటి, ఆయూబ్, పున్నయ్య, ఎస్‌కె.అన్వర్, వెంకటే శ్వర్లు, నారాయణ, శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

టీఎస్‌సీపీఎస్‌ఈయూ అయుత ధర్మదీక్షను విజయంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగన్న

సూర్యాపేటటౌన్ : జనవరి 7న గజ్వేల్‌లో జరిగే టీఎస్‌సీపీఎస్‌ఈయూ అయుత ధర్మ దీక్షను జిల్లా ప్రభుత్వ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు మన్నూరు నాగన్న పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004నుంచి ప్రభుత్వం ఉద్యోగంలో చేరిన వారందరికీ నూతన పెన్షన్ విధానం వర్తింపజేస్తుందని, ఆ విధానంలో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి పెన్షన్ భద్రత లేదని, పదవీ విరమణ అనంతరం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కపాక ప్రవీణ్, కోశాధికారి గుయ్యని ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పొలిశెట్టి ఉపేందర్, గునగంటి నర్సింహారావు, శ్రీనివాసచారి, కృష్ణారెడ్డి, మహేష్, రవీందర్, సంజీవ, దేవయ్య, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాము

సూర్యాపేటటౌన్ :

ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినపల్లి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ పోరాట యాత్ర ఆదివారం సూర్యాపేటకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక 60ఫీట్ల రోడ్డులో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం లక్షలాదిగా నియామకాలు చేపడుతుందని ఆశించి ప్రైవేట్ ఉద్యోగాలు వదిలేసి, కోచింగులు పూర్తి చేసుకొని రాత్రింబవళ్లు నిరీక్షిస్తున్న లక్షలాది మంది నిరుద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నా రు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ప్రాణాలు అర్పించిన యువకులు నేడు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగాలు తగ్గిపోతూ నిరుద్యోగ సమస్య నానాటికి పెరిగిపోతోందన్నారు. సంపూర్ణ పరిష్కారం పక్కన పెడితే ఈ నిరుద్యోగ సమస్య తగ్గించేందుకు కనీసం ప్రభుత్వాశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చే యాలని, మూత పడిన పరిశ్రమలు తెరిపిం చడం వంటి చర్యలు కూడా ప్రభుత్వం చేపట్టడం లేదని అన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాములు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివ రామకృష్ణ, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్.సందీప్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

‘పవర్’ఫుల్..!

▶ మొదటి పేజీ తరువాయి

వినియోగం ఒక్క రోజులోనే ఆరు వేల మిలియన్ యూనిట్లకు పెరిగింది. డిసెంబర్‌లో జిల్లాకు కేటాయించిన విద్యుత్ కోటా 18.30 మిలియన్ యూనిట్లు. కాగా శనివారం సాయంత్రం వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగం 20.99 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. శనివారం అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి కూడా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుండటంతో ఆదివారం సాయంత్రానికి ఉమ్మడి జిల్లాలో విద్యుత్ వినియోగం 26.57 మిలియన్ యూనిట్లుకు పెరిగింది.

ఆటోస్టార్టర్లు తొలగించకున్నా..

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా విజయవంతం కావాలంటే రైతులు తప్పనిసరిగా ఆటోస్టార్టు తొలగించాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిరంతర విద్యుత్ విషయంలో అధికారులు అంచనాలు మరోరకంగా ఉన్నాయి. అన్ని కేటగిరీలతో పాటు, వ్యవసాయానికి కోతలు లేకుండా విద్యుత్ సప్లై చేస్తున్నందున రైతులు అవసరం మేరకే విద్యుత్ వాడుకుంటారని, ఆ తర్వాత యాథావిధిగా సప్లై ఆఫ్ చేసుకుంటారని చెప్తున్నారు. స్టార్టర్లు తొలగించమని రైతులు కోరినప్పుడు వారి నుంచి ఇదే రకమైన సమాధానం వచ్చిందని అధికారులు అంటున్నారు. నిరంతర విద్యుత్ సప్లై చేసిన పక్షంలో అవసరం మేరకు వాడుకుని మిగతా సమయాల్లో రైతులు తమంతట తాముగానే స్టార్టర్లు ఆఫ్ చేసుకుంటారని చెప్తున్నారు. తద్వారా రాబోయే రోజుల్లో విద్యుత్ వాడకం ఇప్పుడున్నంత స్థాయిలో ఉండబోదని, సాధారణ స్థాయికి చేరుకుంటదని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా వ్యవసాయానికి విద్యుత్ వాడకం ఏడాదిలో మూడు మాసాలు తీవ్ర స్థాయిలో ఉంటుంది. జనవరి, ఫిబ్రవరి, మార్చిలో విద్యుత్ వినియోగం అధికంగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు. ఏదిఏమైనప్పటికి 24 గంటల విద్యుత్ సరఫరా ఫలితాలు ఎలా ఉంటాయనేది రోజులు గడిస్తే తప్ప స్పష్టత రాదని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

ఆటోస్టార్టర్లు తొలగించుకోవాలి : ఎస్ఈ కృష్ణయ్య

రైతులు ఆటోస్టార్టర్లు తొలగించుకోవాలి. కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నందున కర్షకులు సహకరించాలన్నారు. అవసరం మేరకు విద్యుత్ వాడుకోవాలి.



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

పట్టాలెక్కని పల్లె ప్రగతి

75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం

150 తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ఎంపికైన మండలాలు

రూ.653 కోట్లు స్వయం ఉపాధి కల్పనకు కేటాయించిన నిధులు..

రూ.450 కోట్లు ప్రపంచ బ్యాంకు సమకూరుస్తున్న నిధులు

రూ.203 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సిన నిధులు


నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

కేటాయింపులు ఉన్నా..

రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..


హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..

రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుక బడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజిపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంట లో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.

జిల్లా చెస్ చాంపియన్‌గా ఉత్తమ్ నరేష్

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని రామన్ కాన్సెప్ట్ స్కూల్‌లో ఆదివారం జరిగిన అండర్–15 బాల, బాలికల చెస్ పోటీల్లో కోదాడకు చెందిన పి.ఉత్తమ్ నరేష్ చాంపియన్‌షిప్ సాధించాడు. జిల్లా చెస్ అసోసియేషన్, రూప టైప్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో విజేతలకు అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ మేధస్సును పెంపొందిస్తుందని, ఓపిక అలవడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, మురళీ, లింగారెడ్డి, రవిచిత్ర పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక


శ్రీనివాసచారి

పెన్‌పహాడ్(సూర్యాపేట) : టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు మన్నూరు నాగన్న తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1న తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారందరికీ నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్‌విధానం అమలు చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా కంచనపల్లి శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్. వెంకటేష్, కోశాధికారిగా జానిషరీఫ్, అసోసియేట్ అధ్యక్షుడిగా చింత కృష్ణయ్య, అన్వర్, ఉపాధ్యక్షులుగా టి. వెంకన్న, ఆర్. సైదమ్మ, కార్యదర్శులుగా వెంకన్న, శంకర్‌లను ఎన్నుకున్నారు.

యానాల వీరారెడ్డికి నివాళి

సూర్యాపేట : పీడీఎస్‌యూ ఉద్యమ నాయకుడు యానాల వీరారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేశోజు మధు, శంకర్, శంకర్‌రెడ్డి, శ్రీను, వెంకన్న, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంబురం

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- కేక్‌లకు పెరిగిన గిరాకీ
- ఆఫర్లు ప్రకటించిన బేకరీ, రెస్టారెంట్ల నిర్వాహకులు


సూర్యాపేట : కలర్లను కొనుగోలు చేస్తున్న మహిళలు

భానుపురి(సూర్యాపేట):

గతస్మృతులను నెమరువేసుకుంటూ.. నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో ముందుకు సాగేందుకు పట్టణ ప్రజలు సిద్ధమయ్యారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికేందుకు అన్ని వర్గాల ప్రజలు సమాయత్తమవుతున్నారు. ఇందుకోసం జరిగే వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు. దీంతో ఆదివారం సాయంత్రం నూతన సంవత్సర కేక్‌లు, కూల్‌డ్రింక్స్‌తో పాటు మహిళలు రంగురంగుల ముగ్గులు కొనుగోలు చేసేందుకు తరలివచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేశారు.

కేక్‌లకు యమగిరాకీ

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అన్ని వర్గాల ప్రజలు కేక్‌లను కట్ చేసేందుకు ఆసక్తి చూపా రు. దీంతో దుకాణదారులు ప్రత్యేకంగా షామియానాలు ఏర్పాటు చేసి ఆఫర్లు ప్రకటించి కేక్‌లను విక్రయించారు. కేక్‌లను కొనుగోలు చేసిన వారికి కూల్‌డ్రింక్స్ ఉచితంగా అందించడంతో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఈ దుకాణాల వద్ద ప్రజలు బారులుదీరారు. రెస్టారెంట్లు సైతం ఆఫర్లను ప్రకటించి పలు రకాల బిర్యానీలు, స్వీట్లను విక్రయించాయి. ఆదివారం రాత్రి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.


సూర్యాపేట : బేకరీ దుకాణంలో కేక్ కొనుగోలు చేస్తున్న ప్రజలు


సూర్యాపేట : పూలను కొనుగోలు చేస్తున్న యువతులు

శాశ్వత నీటి సమస్య పరిష్కారానికే ‘భగీరథ’


ట్యాంకు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న అప్పిరెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : గ్రామాల్లో ప్రజల శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికే ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ప్రవేశ పెట్టిందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొణతం అప్పిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాశ్చ్యానాయక్ తండా ఆవాసం కర్రె బీమ్లా తండాలో నిర్మించనున్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్ కనగాల శారదాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు కుమారిబాబునాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పబ్బుసైదులు గౌడ్, ధరావత్ మోతిలాల్ నాయక్, చీమ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘తెలుగుభాష చరిత్రను చాటిన ఘనత కేసీఆర్‌దే’

సూర్యాపేట : తెలుగుభాష చరిత్రను చాటిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు నాగరాజు అన్నారు. ఆదివారం స్థానిక గాంధీపార్కులో జరిగిన ఎస్సీ, ఎస్టీల తెలుగు ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాతృభాషను జీవభాషగా పేర్కొంటూ తల్లిభాషకు పెద్దపీట వేద్దామన్న కేసీఆర్ సందేశాన్ని యావత్ తెలుగు ప్రజానికానికి ఈ ఉత్సవాలు చేరవేశాయన్నారు. ఈ సమావేశంలో పల్లేటి లక్ష్మణ్, ఇరుగున ర్సయ్య, శ్రీకాంత్, వెంకటేష్, వీరబాబు, రమేష్, రవి, సతీష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

More transpiration leads more rainfall



Sura Satyanarayana

10th Class Special
Biology (EM)

TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions you would suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్ ప్రత్యేకం

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు

2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం

3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)

4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం

5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు

6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు

7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే

8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం

9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు

10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project

11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్

12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం

13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు

14. కింది వాటిలో 'ల్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు

15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అధికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు

17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు

18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అలూషియన్ ద్వీపాలు
బి) కాకసస్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు

19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)

20. 'ఫుజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టోర్నిడోలు
సి) సునామీలు డి) భూపాతాలు

21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27

22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.

23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా

24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009

25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై

26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు

27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి

28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత

29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000

30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా

31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టోర్నిడో డి) భూపాతం

32. 'టోర్నిడో' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను

33. అతి తీవ్రమైన టోర్నిడోల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన

34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టోర్నిడో

35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టోర్నిడోలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్

36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం

37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020

38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్వేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హెల్యాకోలా

39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా

40. 'మధ్యధరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ఫ్యూజియామా

41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ

42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్

43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా

2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0

3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ఫ్యూజియామా


4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్- 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ

5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి



నాన్నా చెప్పవా


గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?

గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.



సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.




పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





28 (answer printed upside down)

కస్తూర్బాలో 'కొత్త'మెనూ

నాగారం (తుంగతుర్తి) /సూర్యాపేట టౌన్:



అర్వపల్లిలోని కస్తూర్బా విద్యాలయం

కస్తూర్బా పాఠశాలల్లో చదివే బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా మెనూలో పలు మార్పులు చేసింది. ఇప్పటి వరకు అన్నం, పప్పు, గుడ్డుతో సాగుతున్న మెనూలో మార్పులు చేసి విద్యార్థినులకు నేటినుంచి మాంసాహారంతో కూడిన భోజనం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

18 పాఠశాలల్లో 2975 మంది విద్యార్థినులు

జిల్లాలో 18 కేజీబీవీ పాఠశాలలు ఉండగా వాటిలో 2,975 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరికంతో మగ్గుతున్న బాలికలు ఆర్థిక స్థోమతలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారు. ఇలాంటి వారికి ఉచిత వసతి, భోజనంతో పాటు పలు సదుపాయాలతో కూడిన విద్యను కేజీబీవీల్లో అందిస్తున్నారు. అయితే బాలికలు సాధారణ భోజనం తీసుకోవడంతో తరుచూ అనారోగ్యానికి గురికావడంతో పాటు శారీరక రుగ్మతులకు లోనవుతున్నారని భావించిన ప్రభుత్వం వారికి పౌష్టికాహారం అందించేందుకు చర్యలు చేపట్టింది. పాత మెనూలో కూరగాయలతో పాటు గు డ్డు, పరిమిత చికెన్ మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుతం చికెన్‌తో పాటు మటన్, గుడ్లు, నెయ్యి, పాలకు ప్రా. దాన్యత కల్పించి కొత్త మెనూను రూపొందించారు.

- కేజీబీవీల్లో విద్యార్థినులకు మటన్, చికెన్, గుడ్డుతో భోజనం
- పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

కొత్తమెనూ ఇదే..

విద్యార్థినులకు నెలలో రెండు రోజులు మటన్ (మేకమాంసం), నాలుగు రోజులు చికెన్, నాలుగు రోజులు గుడ్డు, ఒకరోజు మిఠాయి, ప్రతిరోజు నెయ్యితో కూడిన భోజనం అందించనున్నారు. కామన్ మెనూ ప్రకారం వారానికి నాలుగు రోజులు గుడ్లు ఇస్తారు. 1, 3 ఆదివారాలు, 2, 4 బుధవారాల్లో కోడిమాంసం 100 గ్రాముల చొప్పున, 2, 4 ఆదివారాల్లో 40గ్రాముల చొప్పున మటన్ ఇవ్వనున్నారు. ప్రతి ఆదివారం మిఠాయి తప్పనిసరిగా చేస్తూ మెనూలో చేర్చారు. అలాగే రోజుకు 1.50 మి.లీ పాలను ఒక్కో విద్యార్థినికి ఇవ్వనున్నారు. వంట తయారీకి విజయనూనె, రైస్‌బ్రాన్ ఆయిల్ తప్పని వాడాల్సిందేనని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఇందుకోసం ఒక్కో విద్యార్థిని పేరిట ప్రభుత్వం రోజుకు రూ.33.33 ఖర్చుచేయనుంది.

సవరించిన మెనూతో జిల్లాలో 2975 మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరనుంది. ప్రతిరోజు విద్యార్థినులకు పౌష్టికాహారం లభించడంతో శారీరక రుగ్మతలు తగ్గి హాజరుశాతం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

బాలికలకు ప్రయోజనం..

వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన పౌష్టికాహారం లేకపోవడం వల్ల రక్తహీనతతో పరీక్షల సమయంలో మంచి మార్కులు సాధించలేకపోతున్నారు. ఈ మెనూ అమలైతే విద్యార్థినులు ఆరోగ్యవంతులు ఎదగడంతోపాటు పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించి ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

విద్యార్థినుల్లో శారీరక, మానసిక ఎదుగుదల..



ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటినుంచి కేజీబీవీల్లో విధిగా నూతన మెనూ అమలు కానుంది. ఎదిగే వయసులో పిల్లలకు పోషకాహారం తప్పనిసరి. గతంలో చికెన్ మాత్రమే బాలికలకు అందేది. సాధారణ భోజనంతో విద్యార్థులు రక్తహీనతతో బాధపడేవారు. ఇప్పుడు చికెన్, మటన్, గుడ్లు, తాజా కూరగాయాలతో విద్యార్థినులకు ఆరోగ్యపరంగా ప్రయోజనం చేకూరడంతోపాటు, శారీరక, మానసిక ఎదుగుదల వృద్ధి చెందుతుంది.

వెంకటనర్సమ్మ, డీఈఓ, సూర్యాపేట

ఘనంగా అయ్యప్పమాలధారుల ఇరుముడి పూజ


ఎంపీపీ జానయ్యకు ఇరుముడి ఎత్తుతున్న మంత్రి

సూర్యాపేటరూరల్ : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన అయ్యప్ప మాలాధారులు ఆదివారం ఇరుముడులతో శభరి బయలుదేరారు. 41 రోజుల పాటు దీక్షతో ఉన్న మాలాధారులు పెద్దమ్మతల్లి ఆలయంలో విఘ్నేశ్వర, శుభ్రమణ్యస్వామి, అయప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖామాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్యాయాదవ్‌కు ఇరుముడి ఎత్తారు. రవి మేలుశాంతి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వీ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనువాస్‌గౌడ్, సర్పంచ్ వట్టె రేణుక, రాపర్తి సైదులు, గండమల్ల వెంకన్న, జానకి రాములు, బాణోత్ జానునాయక్, వల్లాల సైదులు, బాణోత్ కేశవ్‌నాయక్, సూపర్ సైదులు, ఉపేందర్, నాగేశ్వరరావు, రాగం లింగయ్యాయాదవ్, వంగాల శ్రీనువాస్‌రెడ్డి, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడి


ఇరుముడి కార్యక్రమంలో మాలధారులు

పెన్‌పహాడ్(సూర్యాపేట) : అనంతారంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులు ఇరుముడి కార్యక్రమాన్ని గురుస్వామి కొడిదల రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు శబరిమలై తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రవి, కొడిదల బన్ని, రవి, నాగయ్య, తంకెలపల్లి ప్రణయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం:	590అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	: 542.80అడుగులు
ఇన్‌ఫ్లో	: 5,529 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:22,761క్యూసెక్కులు
ఎడమకాల్వకు	: 7,194 క్యూసెక్కులు
కుడికాలువకు	:9,540క్యూసెక్కులు
రివర్స్‌పంపింగ్	:3,575క్యూసెక్కులు
ఏఎమ్మార్పీకాల్వకు	:2,200క్యూసెక్కులు
జలవిద్యుత్	: 95 క్యూసెక్కులు
డైవర్శన్ టన్నెల్	: 10క్యూసెక్కులు
నీటి ఆవిరి	: 147క్యూసెక్కులు

మూసీ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం:645 అడగులు
ప్రస్తుత నీటిమట్టం:642.67 అడుగులు
ఇన్‌ఫ్లో: నిల్
ఔట్‌ఫ్లో: నిల్
కుడి ప్రధాన క్వాలకు: 280 క్యూసెక్‌లు
ఎడమ ప్రధాన కాల్వకు:330 క్యూసెక్‌లు
పట్టణ ప్రజల తాగునీటి కోసం:10క్యూసెక్‌లు

• న్యూ ఇయర్ జోష్ ..!

భానుపురి(సూర్యాపేట) : నూతన సంవత్సర సంబురాలను జిల్లావ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సంబురాలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణాసంచా మోతలో నృత్యాలు చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కేక్‌లు కట్ చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులు వేసి సంబురాలు జరుపుకున్నారు.


సూర్యాపేటలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ...


కేక్ కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక


తుంగతుర్తిలో వైద్యశాఖ ఆధ్వర్యంలో..


సూర్యాపేటలో విద్యార్థినుల సంబురాలు


కేక్ కట్ చేస్తున్న పెద్దిరెడ్డి రాజా

వినూత్నంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు



కోదాడ : పట్టణంలోని తేజ టాలెంట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు నూతన సంవత్సరం సందర్భంగా వినూత్నంగా శుభాకాంక్షలను తెలిపి పలువురిని ఆకట్టుకున్నారు.

పీఆర్‌టీయూ తెలంగాణ డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పీఆర్‌టీయూ తెలంగాణ 2018 డైరీని కలెక్టర్ సురేంద్రమోహన్ ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు ఎల్లవేళలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కోడి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అంకతి వెంకన్న, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, రమేష్, కార్యదర్శులు శ్రీనివాస్, వెస్లీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు విమలాకుమారి, పట్టణ అధ్యక్షుడు లింగమూర్తి, వివిధ మండలాల అధ్యక్షులు లక్ష్మినారాయణ, సత్యనారాయణ, శ్రీనివాసాచారి తదితరులున్నారు.



పాడికి ఆసరాగా!

ప్రయోజనం

- పాడి పశువు బీమా.. రైతుకు ధీమా
- ప్రీమియంలో రైతు వాటా 20శాతమే..
- సంవత్సరంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు
- ఒక రైతు గరిష్టంగా ఐదు పశువులకు బీమా చేసుకునే అవకాశం

ఆలేరు :

సాగు బండి సాఫీగా సాగాలంటే పశువులు ఉండాల్సిందే. వర్షాభావ పరిస్థితుల్లో రైతుకు వెన్నుదన్నుగా నిలిచేది పాడి పరిశ్రమే. అలాంటి పాడి పరిశ్రమపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. పాడి పశువులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టాయి. ఇందుకు సంబంధించి కొత్తగా మార్గదర్శకాలను జారీ చేశాయి. మారిన నిబంధనలతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడకుండా 80శాతం బీమా ప్రీమియాన్ని సర్కారే భరిస్తుంది. ఇందులో 50 శాతం వాటా కేంద్ర ప్రభుత్వానిది, 30 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. రైతు 20శాతం ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. పశువులకు ఒక సంవత్సరం లేదా 2 సంవత్సరాల వరకు బీమా చేయించుకోవచ్చు. ఈ పథకం దేశవాళీ, సంకరజాతి, పాలిచ్చే అన్ని జాతుల ఆవులు, గేదెలకు వర్తిస్తుంది. పశువుకు బీమా చెల్లించిన 15 రోజుల నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. ఇప్పటి వరకు రూ.60వేలు విలువ చేసే గేదెకు లేదా ఆవుకు బీమా చేయాలంటే రూ.2,500 వరకు ప్రీమియం చెల్లించాల్సి వచ్చేది. ఈ ఏడాది రూ.630 చెల్లిస్తే చాలు. ఒక వేళ బీమా చేసిన పాడి పశువు చనిపోతే రూ.60 వేల వరకు పరిహారం పొందవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఐదు పశువుల వరకు పరిమితి

గతంలో ఒక కుటుంబంలో ఒక్క పశువుకు మాత్రమే బీమా వర్తించేది. ఒకపాడి రైతు ఐదు పశువుల వరకు బీమా చేయించవచ్చు. బీమా చెల్లించిన 15 రోజుల్లో పశువు మృతిచెందితే బీమా వర్తించదు. ప్రమాదం, వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాల ద్వారా మరణించిన వాటికే బీమా వర్తిస్తుంది. అయితే బీమా ప్రీమియం చెల్లించిన ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా సంబంధిత పశువైద్యాధికారి సమక్షంలో వేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా అనుకోకుండా బీమా చేసిన పశువును అమ్ముకోవాల్సి వస్తే రూ.50 తీసుకొని కొనుగోలు చేసిన వ్యక్తిపేరిట పాలసీని బదలాయింపు చేస్తారు.

రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, పాముకాటు, విద్యుదాఘాతాలు, సీజనల్ వ్యాధుల బారిన పడి పశువులకు బీమా వర్తిస్తుంది. పశువు చనిపోయిన వెంటనే రైతులు స్థానిక పశువైద్యాధికారికి తెలియజేయాలి. బీమా

రైతుల ఖాతాల్లోకే..

కంపెనికీ సమాచారమందించి వారి ప్రతినిధుల సమక్షంలోనే పశువైద్యాధికారి పోస్టుమార్టం జరుపుతారు. ప్రమాదం వల్లే పశువు మృతిచెందినట్లు తేలితే వెంటనే రైతు బ్యాంకు ఖాతాలో పరిహారాన్ని జమచేస్తారు. చెల్లించిన ప్రీమియాన్ని బట్టి రూ.10 వేల నుంచి రూ.60వేల వరకు బాధిత రైతులు బీమా సొమ్ము పొందవచ్చు.

పశుబజార్ వెబ్‌సైట్ ప్రారంభం

పశువులు అమ్మాలనుకునే వారు, కొనాలనుకునే వారికి పశుసంవర్ధక శాఖ ఇటీవలే పశుబజార్ వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఈ వెబ్‌సైట్ ద్వారా అమ్మకాలు, కొనుగోళ్లు జరుపవచ్చు. దళారుల ప్రమేయం ఉండదు. పశువులు, గొర్రెలు అమ్మలనుకునే వారు తమ పూర్తి వివరాలతో పాటు చిత్రాలను నెట్‌లో పశుబజార్ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తే కొనేవారు వాటి వివరాల ఆధారంగా లావాదేవీలు జరుపుతారు. నమోదు వివరాలు 30 రోజులకు మాత్రమే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే ఈ వెబ్‌సైట్‌పై అవగాహన కల్పించాల్సి ఉంది.

ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు.



పశువుల బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి పరిమిత గడువు లేదు. సంవత్సరంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. బీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దొంగతనాలకు గురైన పశువులకు బీమా వర్తించదు.ఆర్థిక నష్టాన్ని బీమా ద్వారా పూడ్చుకోవచ్చు.

- శ్యాంసుందర్, పశువైద్యాధికారి, ఆలేరు

ఇక.. స్మార్ట్ వర్క్!

- త్వరలో అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు, సూపర్‌వైజర్లకు ట్యాబ్‌లు
- పౌష్టికాహారం పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు చర్యలు
- పిల్లల బరువు, మహిళల్లో రక్తహీనతను నివారించడమే లక్ష్యం




మిర్యాలగూడ టౌన్ :

సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం సరిగా అందుతున్నది.. లేనిది పర్యవేక్షించేందుకు 'జాతీయ పౌష్టికాహార మిషన్'ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు, ఆశవర్కర్లు అందిస్తున్న సేవలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించేందుకు టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, సూపర్‌వైజర్లకు కంప్యూటర్లు, ట్యాబ్‌లను అందించేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపడుతుంది. ప్రతి అంగన్‌వాడీ టీచర్ కేంద్రాలకు సంబంధించిన పౌష్టికాహారం వివరాలను ఎప్పటికప్పుడు స్మార్ట్ ఫోన్లలో నమోదు చేసే విధంగా ప్రణాళికను తయారు చేస్తున్నారు. దీంతో పౌష్టికాహారం పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. త్వరలోనే ఈ విధానం అమలు చేసేందుకు యంత్రాంగం సిద్ధమవుతోంది.


సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షణ


అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పిలలకు పౌష్టికాహారాన్ని అందించి వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మంత్రి మండలి ఇటీవల జాతీయ పౌష్టికాహార మిషన్ ఏర్పాటుకు ఆమోద ముద్రవేసింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార పంపిణీని పర్యవేక్షించి, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించనున్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, సూపర్‌వైజర్లకు ట్యాబ్‌లు, కంప్యూటర్లు అందించేందుకు చర్యలను చేపట్టింది. అంగన్‌వాడీ టీచర్లకు అందించే స్మార్ట్‌ఫోన్లల్లో ప్రతి నెల చిన్నారుల బరువు, ఎత్తును తూకం వేసి పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై తల్లిదండ్రులకు సమాచారం అందించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పథకాలను సక్రమంగా అందుతున్నాయా? లేదా తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం వాడుతున్నారు. చిన్నారులు, బాలింతలకు గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను కూడా ఎప్పటికప్పుడు స్మార్ట్ ఫోన్లల్లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయనున్నారు.



పౌష్టికాహారలోపం నియంత్రణే లక్ష్యం

చిన్నారులు, గర్భిణుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నది. ఇటీవల తక్కువ బరువు ఉన్న పిల్లలు జన్మించడం, రక్తహీనతతో బాధపడుతున్న మహిళల సంఖ్య పెరిగిపోతుంది. దీంతో కేంద్ర మంత్రిమండలి జాతీయ పౌష్టికాహారం మిషన్ ద్వారా 2020 నాటికి తక్కువ బరువు ఉన్న శిశు జననాల రేటును 2శాతం, మహిళలు, కౌమర బాలికల్లో రక్తహీనతను 3శాతం తగ్గించాలనే లక్ష్యంతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పౌష్టికాహారం సరఫరాలో లోపాలను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కేంద్రం ప్రత్యేక దృష్టిని సారించింది.





నూతనోత్సాహం

నూతన సంవత్సర వేడుకలను ఉమ్మడి జిల్లా ప్రజలు ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువతీయువకులు కేక్ కట్‌చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆటాపాటలతో సందడి చేశారు. మహిళలు ఇంటి ముందు ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు


భువనగిరి : కళాశాలలో విద్యార్థినుల స్టెప్పులు


సూర్యాపేట : కేక్ కట్ చేస్తున్న కళాశాల విద్యార్థినులు


నల్లగొండ : ముగ్గు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్న మహిళ



నకిరేకల్ : తన నివాసంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ : కేరింతలు కొడుతున్న యువకులు

ఓడీఎఫ్ దిశగా..

- అభివృద్ధి పథంలో ఆచార్యులగూడెం
- గ్రామంలో 98 శాతం మరుగుదొడ్లు, 95 శాతం సీసీ రోడ్ల నిర్మాణం
- 90 శాతంపైగా పక్కా భవనాలు
- ఆదర్శంగా నిలుస్తోన్న పల్లె


ఆచార్యులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం


గ్రామంలో ఓ ఇంటి ముందు నిర్మించుకున్న మరుగుదొడ్డి



చిలుకూరు(కోదాడ):

చిలుకూరు మండలంలో చిన్న గ్రామం ఆచార్యుల గూడెం. ఈ ఊరిలో గతంలో అన్నీ సమస్యలే. ఏ వీధికెళ్లినా బురదమయంగా కనిపించేవి. ప్రధాన రహదారి కూడా అధ్వానంగా ఉండేది. తాగునీరు అంతంతే సరఫరా అయ్యేది. కానీ నేడు ఈ గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. ఏ వీధిలో చూసినా సీసీ రోడ్లే. తాగునీరు పుష్కలం. ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోవడంతో గ్రామం అభివృద్ధి చెందుతోంది.

95 శాతం సీసీ రోడ్లు

ఆచార్యులగూడెం గ్రామస్తులు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడతారు. గ్రామంలో 95 శాతం సీసీ రోడ్లు ఉన్నాయి. ఎంత వర్షం వచ్చినా వీధులు బురదమయం కాకుండా సీసీ రోడ్లు నిర్మించారు. అంతటా డ్రెయినేజీలు నిర్మించారు. ఇంకా 20 శాతం నిర్మించాల్సి ఉంది. తాగునీటి సమస్య లేకుండా పైపు లైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీరు అందించారు.

స్వచ్ఛగ్రామం దిశగా..

గ్రామస్తులను అధికారులు, ప్రజాప్రతినిధులు చైతన్యం చేయడంతో గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల గ్రామానికి 79 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వీటిలో 49 మంది మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. 69 నిర్మాణ దశలో పూర్తయ్యాయి. మిగిలిన మరోవారం రోజుల్లో పూర్తవుతాయి. గ్రామంలో రెండు మరుగుదొడ్ల నిర్మాణం చేయిస్తే 100 శాతం పూర్తయిన గ్రామంగా లెక్కల్లోకి ఎక్కుతుంది.


గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు

90 శాతం పక్కా ఇళ్లు

గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంతో దాదాపుగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్నారు. మొదటి విడత కింద ఆదర్శ గ్రామంగా ఎంపిక చేశారు. దీంతో నాటి ప్రభుత్వ ప్రోత్సాహంతో గ్రామంలో 90 శాతం ఇళ్లను నిర్మించుకున్నారు. మొత్తం 480 ఇళ్లు ఉండగా ప్రస్తుతం 420 పక్కా ఇళ్లు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తే 100 శాతం డాబా ఇళ్లు అవుతాయి.

చెరువుకు జలకళ

గ్రామంలోని చెరువుకు మిషన్ కాకతీయ పథకంలో భాగంగా రూ. 20 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. దీంతో చెరువుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా జలకళ సంతరించుకుంది. గ్రామంలో బోర్లు, చేతిపంపుల్లో భూగర్భజలాలు పెరిగాయి. గ్రామంలో ఎలాంటి మంచినీటి సమస్య లేదు.

'హరితహారం'లో మొక్కల పెంపకం

ఈ గ్రామం ప్రభుత్వ పథకాల కార్యక్రమాల అమలులో ముందంజలో ఉంటుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కలను రక్షిస్తున్నారు. గ్రామంలో 7500 మొక్కలు నాటగా నేటి వరకు 6 వేల మొక్కలను సంరక్షించారు.

గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి



గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది. మొదటగా గ్రామ పంచాయతీ నిధులు రూ. 2లక్షలతో పంచాయతీ భవనానికి ప్రహరీ నిర్మించి గేటు ఏర్పాటు చేశాను. ఇప్పటికి గ్రామంలో 95 శాతం సీసీ రోడ్ల నిర్మాణం, 98 శాతం మరుగుదొడ్లు నిర్మించా. ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్ సహకారంతో ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నా. నాలుగేళ్ల కాలంలో గ్రామంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.

- సారెడ్డి వినోదా వీరారెడ్డి, సర్పంచ్, ఆచార్యులగూడెం

2018 Happy New Year హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

మంత్రి సహకారంతోనే పట్టణాభివృద్ధి



వీధులను పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్ : రాష్ట్ర మంత్రి జి.జగదీశ్‌రెడ్డి సహకారంతోనే పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 13, 14 వార్డులను ఆయన పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్‌గా తాను బాధ్యతలు స్వీకరించాక పట్టణంలో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుతోపాటు వీధుల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. పట్టణంలో లో వోల్టేజీ నివారణకు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ కె.నర్సింహ, కౌన్సిలర్లు రవినాయక్, ఎల్లమ్మ, రంగమ్మ, నాయకులు కృష్ణ, సీహెచ్.రాము, మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల సంవత్సరానికి వినూత్న స్వాగతం



2018కి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు


చింతలపాలెం : మండల కేంద్రంలోని ఇండియన్ ఎయిమ్స్ స్కూల్ విద్యార్థులు ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. విద్యార్థులు వెల్‌కమ్ 2018 అనే అక్షరాల ఆకారంలో కూర్చొని స్వాగతం పలికారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అవ్వారి రాజు, ఉపాధ్యాయులు వలి, సుధ, నర్సింహారావు, జ్యోతి పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో రాణించాలి



కేక్ కట్ చేస్తున్న దామోదర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : నూతన సంవత్సరంలో విద్యార్థులు మరింత పట్టుదలతో చదివి రాణించాలని ఎండీఆర్ విద్యా సంస్థ అధినేత మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పాఠశాలలో చిన్నారులతో కలిసి నూతన సంవత్సరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసన్, చిట్యాల అమర్‌నాథరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మన హుజూర్‌నగర్
సాక్షి సూర్యాపేట
సోమవారం | జనవరి | 1 | 2018

మేళ్లచెరువులో విషాదఛాయలు

మేళ్లచెరువు : మండల మాజీ ఉపాధ్యక్షుడు ముడెం బస్విరెడ్డి కుమారుడు ముడెం శ్రీనివాస్‌రెడ్డి (32) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శ్రీనివాస్‌రెడ్డి తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో తండ్రితో పాటు ఉంటూ పోటీపరీక్షలకు సిద్ధమవుతున్నాడు. కొద్దికాలంగా ఇంటికి రాకుండా ఇతర ప్రాంతాల్లో ఉంటూ ప్రిపేర్ అవుతున్నాడు. కాగా ఆదివారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిధిలో ఆత్మహత్యకు పాల్పడడంతో మండలకేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పెద్దోజు పూర్ణయ్యచారి మృతికి సంతాపం

నేరేడుచర్ల : మట్టపల్లి విశ్వబ్రహ్మణ నిత్య అన్నదాన సత్రం వ్యవస్థాపక సభ్యుడు పెద్దోజు పూర్ణయ్యచారి మృతి తీరని లోటని ఆ సంత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య అన్నారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలో పుర్ణయ్యచారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఉద్దోజు సూర్యానారాయణ, ఆకారపు వెంకటేశ్వర్లు, సీతరాములు, మల్లాచారి, రంగాచారి, సూర్యానారాయణ, నర్సింహాచారి, పర్వతాచారి పాల్గొన్నారు.

అరిబండి జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం

హుజూర్‌నగర్ : మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుడు అరిబండి లక్ష్మీనారాయణ జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని సీపీఐ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు అన్నారు. ఆదివారం అరిబండి లక్ష్మీనారాయణ చిత్రపటంతో ప్రచురితమైన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన స్థానికంగా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పెంచికల్‌దిన్నె సర్పంచ్ సుంకర క్రాంతికుమార్, మాజీ జెడ్పీటీసీ వట్టికూటి జంగమయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

'హామీ మేరకే 24 గంటల విద్యుత్'

నేరేడుచర్ల : ఎన్నికల ఇచ్చిన వాగ్దానం మేరకే టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాను 2018 జనవరి 1 నుంచి అమలు చేస్తుందని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సాముల శివారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పాలకీడు మండలంలోని గుండ్లపహాడ్ గ్రామశివారులోని రాఘవపురంలో తన వ్యవసాయ బావికి ఉన్న కరెంట్ మోటారు ఆటోమేటిక్ స్టార్టర్‌ను స్వచ్ఛందగా తొలగించి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతులకు 24 గంటల సౌకర్యంతో పాటు ఎకరాకు రూ.4వేల పంట సాగుకు ఖరీఫ్ నుండి అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నగేష్, సబ్ ఇంజనీర్ సాయికుమార్, లైన్‌మెన్ పేతూరు, జూనియర్ లైన్‌మెన్ మొషయ్య, టీఆర్‌ఎస్ నాయకులు పుట్లూరి నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వరియా, దాస్, కోటేష్ పాల్గొన్నారు.



ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగిస్తున్న శివారెడ్డి

కళారంగానికి చేయూతనివ్వాలి

మఠంపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రంగస్థల కళారంగానికి మరింత చేయూతనందించాల్సిన అవసరం ఉందని జిల్లా కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ ఎం.ఎం.యాదవ్ కోరారు. మండలంలోని పెదవీడులో స్థానిక శ్రీలక్ష్మీనరసింహ నాట్యకళామండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పలువురు కళాకారులను సన్మానించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో కళానాట్య మండలి అధ్యక్షుడు పశ్య కృష్ణారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆదినారాయణరెడ్డి, పశ్య గోపిరెడ్డి, ఇంటి శేషులు, జానకిరాంరెడ్డి, కోట లక్ష్మయ్య, భద్రయ్యాచారి, గుమ్మడెల్లి సైదులు, గుంటి పిచ్చయ్య, బుర్రి సుబ్బయ్యనాయుడు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎంఎం యాదవ్

కరాటేతో శారీరక దారుఢ్యం



బెల్టులు బహుకరిస్తున్న ఎంపీపీ గీతా

నేరేడుచర్ల : కరాటేతో శారీర దారుఢ్యం పెంపొందించుకోవడంతో పాటు ఆత్మరక్షణ చేసుకోవచ్చునని నేరేడుచర్ల ఎంపీపీ రామవత్ గీతారాంచందర్ అన్నారు. ఆదివారం ఆమె స్థానిక అంజలీ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన కరాటే జూడో బెల్ట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి బెల్టులు, సర్టిఫికేట్స్ ప్రధానం చేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజలీ స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.సైదిరెడ్డి, కరాటే కోచ్‌లు కరుణాకర్, రాజు, అశోక్, టీఆర్‌ఎస్ నాయకులు రాంచందర్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఎంబీ కెనాల్ వద్ద మామిడితోటలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు కోరారు. ఆదివారం స్థానికంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను ఆ పార్టీ నాయకులతో కలసి పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల అమర్‌నాథరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు యల్లారెడ్డి, నాయకులు మల్లయ్య, అబ్దుల్‌రజాక్‌బాబా పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాసోజు శంకరమ్మ అన్నారు. ఆదివారం స్థానికంగా ఎర్రారానికి చెందిన పి.శంభయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు వీరంరెడ్డి శంకర్‌రెడ్డి, పగడాల వీరస్వామి, అచ్చయ్య, రామాంజనేయులు, శ్రీనివాసరావు, రాయల వెంకటేశ్వర్లు, బాలసైదులు, జింకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా పాషా



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

గరిడేపల్లి : బీజేపీ మైనార్టీ మోర్చా నియోజకవర్గ అధ్యక్షుడిగా కీతవారిగూడెనికి చెందిన షేక్‌పాషాను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ అస్లం ఆదివారం ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బా భాగ్యరెడ్డి తెలిపారు.

బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా దాదాబుడే



ఎస్‌కె దాదాబుడే

చింతలపాలెం : మండలంలోని కిష్టాపురానికి చెందిన ఎస్‌కె దాదాబుడే హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ ఆదేశాల ప్రకారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ ఆదివారం దాదాబుడేకు నియామక పత్రం అందజేశారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం

నేరేడుచర్ల : టీ మాస్ ఆధ్వర్యంలో 2018 జనవరిలో ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక అరిబండి భవన్‌లో నిర్వహించిన టీ మాస్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జనవరి 2 నుంచి 10 వరకు టీ మాస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి గ్రామకమిటీలను ఎన్నుకుంటామన్నారు. 11, 12 తేదీల్లో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేసి 13, 14, 15 తేదీల్లోలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. 16 నుంచి 19 వరకు రిలే నిరాహర దీక్షలు, 19న తహసీల్దార్ కార్యాలయ ముట్టడి, 22న ,లో కలెక్టరేట్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెలడించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కె.నగేష్, నాయకులు మీనయ్య, కట్టా మధు, రాంమూర్తి, చిన్నయ్య, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి చేయూతనందించాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి పాలకులు చేయూతనందించాలని పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అంకతి అప్పయ్య అన్నారు. ఆదివారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సంఘం సభ్యులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెన్నా సోమయ్య, కోశాధికారి కుక్కడపు కాశయ్య, సంఘం నాయకులు ఎంబి.దేవదానం, కేవీఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ శక్తులకు ఊతం'

నేరేడుచర్ల : కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊతమిచ్చే విధంగా తిరుపతిరావు కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందించినట్లుగా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు డు డి. ధనుంజయనాయుడు అన్నారు.

హలో సాక్షి..
కోదాడ 97053 46214,
కోదాడ అర్బన్ 90102 01870,
కోదాడ రూరల్ 9640422134
చిలుకూరు 97053 46211,
నడిగూడెం 97053 46210,
మునగాల 97053 46213,
మోతె 90101 33006
అనంతగిరి 80996 59291

2018 కోదాడ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

విజయమే లక్ష్యంగా ముందుకెళ్దాం

కోదాడ : నూతన సంవత్సరంలో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తూ నియోజకవర్గంలో గులాబీ జెండాను రెపరెపలాడించాలని టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.శశిధర్‌రెడ్డి కోరారు. ఆదివారం శాంతినగర్‌లో తన వ్యవసాయ క్షేత్రం వద్ద ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని బాబుతో కలిసి ఆయన కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పాండురంగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత, ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, నాయకులు కుక్కడపు బాబు, డేగబాబు, గరిణె కోటేశ్వరరావు, పారా సీతయ్య, మట్టపల్లి శ్రీనివాసగౌడ్, కేఎల్ఎన్ ప్రసాద్, ఎస్‌కె. నయీం, ఖాజాగౌడ్, రాయపూడి వెంకటనారాయణ, కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, సుంకరి అజయ్‌కుమార్, వక్కంతుల విజయ్‌కుమార్, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్ల కోటేశ్వరరావు, బజ్జూరి వెంకటరెడ్డి, రమేష్‌బాబు, మీరా తదితరులు పాల్గొన్నారు.


కేక్‌కట్ చేస్తున్న శశిధర్‌రెడ్డి, ఎర్నేని బాబు, వంటిపులి అనిత

- ఆలయ చైర్మన్‌గా నర్సింహారావు

కోదాడరూరల్ : మండలంలోని గణపవరం వరవర రంగనాయకస్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన కామిశెట్టి నర్సింహారావు ఎన్నికయ్యారు.

రవికుమార్‌కు అభినందన

కోదాడరూరల్ : మండల పరిధిలోని రామలక్ష్మీపురానికి చెందిన పాముల రవికుమార్ ఓయూ నుంచి డాక్టరేట్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన్ను కొప్పుల పుభాష్‌రెడ్డి, పాముల భాస్కర్, బుడిగ వీర బాబు, విజయ్‌భాస్కర్, బల్గూరి దుర్గయ్య, యలమర్తి శౌరి, కమలాకర్, శ్రీను, శ్రీకాంత్, సైదులు, సత్యనారాయణ, నర్సింహారావు, రంగారావు, లక్ష్మారెడ్డిలు అభినందించారు.

ప్రభుత్వమే నిర్వహించాలి

నడిగూడెం : సాగర్ ఎడమ కాల్వపై ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగులు వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రామాపురంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎం కేసీఆర్ పర్యటించిన సమయంలో ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని హామీనిచ్చారని గుర్తు చేశారు. ఆ హామీచ్చి నాలుగేళ్లు దాటినా నేటికీ స్పందనకరువైందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు ఏనుగుల మోహన్‌రావు, వెంకన్న, వేలాద్రి పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



శ్రీనివాస : హలో..
రంగా : ఒక్క క్షణం
శకుంతల : సప్తగిరి ఎల్ఎల్‌బీ
వెంకటేశ్వర : ఎంసీఏ
సాయికృష్ణ : 2 కంట్రీస్
కృష్ణప్రియ : హే పిలగాడ

కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా



జెండా ఆవిష్కరిస్తున్న మేకల శ్రీనివాసరావు

కోదాడరూరల్ : కార్మికులకు అండగా ఏఐటీయూసీ జెండా ఉంటుందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్‌లో ఫోరస్ పరిశ్రమ ఎంప్లాయీస్(ఏఐటీయూసీ అనుబంధ) యూనియన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులకు పరిశ్రమలో భాగస్వామ్యాలు కల్పిస్తు, పనికి తగిన వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కర్ర రవి, సతీష్‌కుమార్, రామారావు, ఆంజనేయులు, సత్యనారాయణ, కరుణాకర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా నర్సింహారావు



కోదాడఅర్బన్ : సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా మునగాల మండలం జగన్నాథపురానికి చెందిన జిల్లేపల్లి నర్సింహారావు ఎన్నికయ్యారు. హుజూర్‌నగర్‌లో ఇటీవల నిర్వహించిన పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా ఆయనను జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు.

మరుగున పడేశారు

- నిధులు మంజూరై సంవత్సరం
- నేటికీ మొదలు కాని మరుగుదొడ్ల నిర్మాణ పనులు



నిధులు మంజూరై ఏడాది దాటినా అధికారుల నిర్లక్ష్యంతో మరుగుదొడ్ల నిర్మాణాన్ని మరుగన పడేశారు. దీంతో 400 మంది బాల, బాలికలు మరుగుదొడ్ల సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక అధికారుల నుంచి జిల్లా అధికారుల వరకు ఫిర్యాదులు చేసినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో బాలురు విధిలేక బహిరంగ మూత్ర విసర్జన చేస్తుండగా బాలికలు మాత్రం మూత్రశాలలు వెల్లాల్సి వస్తుందని మంచినీరు తాగడమే మానేశారు.



కోదాడ :

కేఆర్ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలు కలిసి ఉన్న సమయంలో దాదాపు 40 సంవత్సరాల క్రితం మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు. ఆ తరువాత డిగ్రీ కళాశాల పక్కనే ఉన్న భవనంలోకి మారగా జూనియర్ కళాశాల పాత ప్రదేశంలోనే కొనసాగుతోంది. అక్కడ ఉన్న రేకుల షెడ్లను కూల్చి ఇటీవల రెండు కొత్త భవనాలను నిర్మించారు. కాని మరుగుదొడ్లు, మూత్రశాలలు మాత్రం నిర్మించలేదు. దీంతో పాతవి పూర్తిగా శిథిలావస్థకు చేరడమే గాక పిచ్చి చెట్లతో అడవిని తలపించే విధంగా మారిపోయాయి. దీంతో విద్యార్థులు వాటిని ఉపయోగించడం మానేశారు.

రూ.10లక్షలు మంజూరు

విద్యార్థుల ఇబ్బందిని కళాశాల సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లడంతో 16-01-2017న ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలను మంజూరు చేసింది. ఈ నిధులతో తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (టీఎస్ఈడబ్ల్యూడీసీ) ఆధ్వర్యంలో కళాశాలలో మరుగుదొడ్లను నిర్మాణం చేయాల్సి ఉంది. కాని ఆ సంస్థద అధికారులు ఈ విషయాన్ని పట్టించుకున్న పాపాన పోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారని, విద్యాసంవత్సరం ముగుస్తున్నా నేటికీ నిర్మాణం ప్రారంభం కాలేదని వారు ఆందోళన చెందుతున్నారు.

అధికారులు ఏమంటున్నారంటే..

మరుగుదొడ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచాం. కాంట్రాక్టర్‌కు వర్క్ ఆర్డర్ కూడ ఇచ్చారు. కాని పనులు మొదలు పెట్టలేదు. గతంలో కాంట్రాక్టర్ ఒక్కసారి వచ్చి పాతవాటిని చూసి పోయాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడ తీసుకెల్లామని కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్‌రావు అంటున్నారు.

సమస్యల పరిష్కారానికి సీపీఎం కృషి

కోదాడఅర్బన్ : సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఎల్లవేళలా పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కుక్కడపు ప్రసాద్ అన్నారు. సీపీఎం పట్టణ నాయకుడు కర్ణకోటి శివాజీ రెండవ వర్ధంతి సందర్భంగా ఆదివారం సుందరయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.ముత్యాలు, దాసరి శ్రీనివాస్, సీహెచ్.భీమయ్య, లక్ష్మయ్య, రహిమాన్, నర్సయ్య, శ్రీను, మరియమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపు చేయాలి



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

మునగాల : ప్రతి రైతు విద్యుత్‌ను ఆదా చేసినప్పుడు భవిష్యత్‌లో కొరత ఉండదని జెడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు అన్నారు. ఆదివారం తాడువాయిలో ఎస్సీ వర్గాలకు చెందిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మచ్చా శంకర్, ముంజల పాపయ్య, గ్రామపెద్దలు జిల్లేపల్లి ప్రసాద్, దేశగాని పాపయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



చిలుకూరులో మాట్లాడుతున్న కొల్లు స్వామి

చిలుకూరు : చిలుకూరు మండల శివారులోని తోటలో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లు స్వామి కోరారు. ఆదివారం చిలుకూరులో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కినపల్లి జానకిరామాచారి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి నాగిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవెల్లి పుల్లారావు, మండల ప్రధాన కార్యదర్శి నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రెమిడాల ఆనందరావు, గన్నా అశోక్, బుడిగెం లింగయ్య, కొండా అన్నపూర్ణ, లక్ష్మీనారా యణ, నరసింహారావు, సైదులు, రమేష్, చిరంజీవి పాల్గొన్నారు.

నడిగూడెం : చిలుకూరులో నేడు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.జలీల్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

కోదాడఅర్బన్ : టీఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు రాజకీయ శిక్షణ ఇచ్చేందుకు గాను జనవరి 6,7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించే సంఘం రాజకీయ శిక్షణా తరగతులలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి ప్రవీణ్ మాదిగ కోరారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కార్యక్రమ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతా బాబుమాదిగ మాట్లాడుతూ డప్పు,చెప్పు కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు నన్నెపంగు సైదులు, రామప్రభాకర్, జిల్లా నాయకులు బచ్చలకూరి నాగరాజు, రాయబారపు కుటుంబరావు, మేళ్లచెర్వు కృష్ణబాబు, పి.గణేష్, విజయభాస్కర్, బాణాల అబ్రహాం, ఆదినారాయణ, కార్తీక్, వెంకటేశ్వర్లు, బాబూరావు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : నాగేంద్రబాబు
అంశం : గొర్రెల పంపిణీ
హోదా : పశువైద్యాధికారి



కోదాడరూరల్ :

ప్రశ్న: మండలంలో ఎన్ని యూనిట్ల గొర్రెలు ఇవ్వాలి ?

జవాబు : మండలంలో 742 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలి

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని యూనిట్లు పంపిణీ చేశారు?

జవాబు : గుడిబండలో 43, గణపవరంలో 44, కొమరబండలో 65, చిమిర్యాలలో 8 యూనిట్లు మొత్తం 160 యూనిట్లు పంపిణీ చేశాం.?

ప్రశ్న: మిగిలిన యూనిట్లు ఎప్పుడు పంపిణీ చేస్తారు.?

జవాబు : మనకు చిత్తూరు జిల్లా నుంచి గొర్రెలు కొనుగోలుకు అనుమతి ఇచ్చారు. అక్కడ నాణ్యమైనా, ఆరోగ్యవంతమైనవి లేవి. అధికారులు ఆదేశించగానే పరిశీలించి పంపిణీ చేస్తాం.

ప్రశ్న: చాలా చోట్ల గొర్రెలు చనిపోయాయిగా..?

జవాబు : ఇక్కడి వాతవారణాన్ని తట్టుకోలేని, రవాణాలో ఇబ్బంది పడ్డ గొర్రెలు ఇక్కడికి తీసుకువచ్చిన తర్వాత కొన్ని చనిపోయాయి.

ప్రశ్న: మండలంలో సబ్సిడీ గొర్రెలను అమ్ముకున్నారా?

జవాబు : అలాంటిదేమి లేదు. మేము గ్రామాలకు వెళ్లి తనిఖీలు నిర్వహిస్తున్నాం. గొర్రెల పెంపకం తెలియని, అనుభవం లేని యాదవులు కొన్ని చోట్ల తీసుకుని అమ్ముకుంటున్నారు.

ప్రశ్న: ఇచ్చిన గొర్రెలకు దాణా ఏమైనా అందజేస్తున్నారా.?

జవాబు : స్లైలో గడ్డిని 75 శాతం సబ్సిడీపై అందజేస్తున్నాం.





తిరుమలగిరి : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం అందించిన స్వచ్ఛ భారత్ రిక్షాలు సిబ్బంది లేక నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి తగిన సిబ్బందిని నియమించి రిక్షాలను సద్వినియోగం చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

అల్పాహారం అందించరూ..!

- ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న 'పది' ప్రత్యేక తరగతులు
- ఉదయం, సాయంత్రం వేళల్లో అల్పాహారం అందక అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థులు
- దాతలు సహకరించాలని వేడుకోలు

తిరుమలగిరి : పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయాల్లో అల్పాహారం అందక ఇబ్బందులు పడుతున్నారు. పరీక్షల ఫలితాలను మెరుగు పరిచేందుకు విద్యార్థులను ఆ సమయాల్లో ప్రత్యేక తరగతుల ద్వారా ఆయా పాఠశాలల్లో సన్నద్ధం చేస్తున్నారు. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 5.45 గంటల వరకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం పాఠశాల సమయానికి వంట కాకపోవడంతో ఏమి తినకుండా తరగతులకు హాజరవుతున్నారు. దీనికి తోడు సాయంత్రం సమయంలో కూడా ఎలాంటి అల్పాహారం అందడం లేదు. దీంతో విద్యార్థులు అర్ధాకలితోనే చదువులు కొనసాగిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకు వచ్చే మూడు నెలలు ఎంతో కీలకం. ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదివితేనే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే ముందస్తుగానే ఫలితాలను మెరుగు పరి చేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఇప్పటి కే 90శాతం మేర సిలబస్‌ను పూర్తి చేశారు. తిరుమలగిరి మండలంలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఈ సంవత్సరం 273 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. అర్ధాకలితో చదవడంతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరుగుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. ఆకలితో తరగతులకు హాజరైతే అనారోగ్య సమస్యలు తలెత్తి పాఠశాల మానేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.



తిరుమలగిరిలో పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు

దాతలు ముందుకు రావాలి..

పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెంచడానికి కొద్ది మంది దాతలు పాఠశాలలో అల్పాహారం అందించారు. దీంతో విద్యార్థులకు అల్పాహారం అందడంతో మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఈ ఏడాది ప్రత్యేక తరగతులు గత నవంబర్ 6 నుంచి ప్రారంభం కాగా ఇప్పటి వరకు అల్పాహారం అందించేందుకు విద్యా శాఖ నుంచి గాని, దాతలు గాని ఎవరూ ముందుకురావడం లేదు. దీంతో విద్యార్థులకు అర్ధాకలి కష్టాలు తప్పడం లేదు. దాతలు స్పందించి ముందుకు వస్తేనే విద్యార్థులకు అల్పాహారం అందుతుంది.

దాతలు స్పందించాలి



పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాతలు ఆపన్నహస్తం అందించాలి. విద్యార్థులకు అరటి పండ్లు, బిస్కెట్లు అందిస్తే ఉత్తీర్ణత శాతం పెరుగుతుంది. ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు. ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, దాతలు స్పందిస్తే విద్యార్థుల ఆకలి తీరుతుంది.

– ఐ.శాంతయ్య, మండల విద్యాధికారి, తిరుమలగిరి

న్యూస్ బాక్స్

సరికొత్త ఆశలతో ముందుకెళ్లాలి



కిశోర్, ఎమ్మెల్యే

తిరుమలగిరి : నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలంతా సరికొత్త ఆశలతో ముందుకెళ్లాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు.

ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి



దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్

నూతనకల్ : 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ అరుణజ్యోతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఓటు అనే వజ్రాయుధం ద్వారా తమకు నచ్చిన పాలకులను ఎంచుకునే అవకాశం ఉన్నందున ఓటు హక్కును కల్గి ఉండి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శులు యాట రవి, నాగుల్‌మీరా, బాణాల భిక్షం రెడ్డి, జహంగీర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో ప్రైవేట్ టీచర్స్‌తో పనిచేయించొద్దు

అర్వపల్లి : ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రైవేట్ టీచర్స్‌తో పనిచేయించొద్దని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్ కోరారు. అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలను ఆదివారం తెరచి ఉపాధ్యాయులు విధులు నిర్వహించడాన్ని నిరసిస్తూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రైవేట్ టీచర్స్ హక్కులను పాఠశాలలు కాలరాస్తున్నాయని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్, సురేష్, కుంభం సోమయ్య, పి. వేణుగోపాల్‌రావు, రాంబాబు, అలీ, రామ్మూర్తి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం



కాంగ్రెస్‌లో చేరిన వారితో మాజీ మంత్రి ఆర్డీఆర్

అర్వపల్లి : వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుంచమర్తి గ్రామ పంచాయతీ ఆవాసం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నారబోయిన వెంకటేశ్వర్లు, పిట్టల రాంబాబు, మహేష్, గొండ్ర చినయల్లయ్య, తొల్సూరి రమేష్, గొండ్ర అర్వపల్లి, చినమల్లయ్య, ఇరుగు వేణు, మిర్యాల సైదులుతో పాటు కొంత మంది ఆదివారం మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దరూరి యోగానందాచారి, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, సంపత్ వెంకన్న, వనం గోపాల్, బైరబోయిన మహరాజు, రమావత్ శేఖర్, పెసర సతీష్‌రెడ్డి, వెంకన్న, బోడ నర్సయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మారోజు వీరన్న జయంతిని విజయవంతం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : కుల వర్గ పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న 56వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ లింగన్న కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మారోజు వీరన్న జయంతి కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.సోమేష్, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, యాదన్న, కడెం లింగయ్య, అజయ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ అందజేత

తిరుమలగిరి : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలు పొందాలని మామిడాల ఎంపీటీసీ సభ్యుడు అబ్బాస్ కోరారు. ఆదివారం తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీటీసీ సభ్యుని భార్య మౌనికకు కేసీఆర్ కిట్‌ను వైద్య సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని, గర్భిణులు తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసవం పొంది ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యానాల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నాగారం : కామ్రేడ్ యానాల వీరారెడ్డి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యానాల వీరారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్ధమానుకోట గ్రామానికి చెందిన యానాల వీరారెడ్డి పీడీఎస్‌యూలో పనిచేస్తూ పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, ఏఐకేఎంఎస్ నాయకులు దాసరి శ్రీను, కుసుకుంట్ల సైదులు, జాజుల సామేలు, కందుకూరి కొండయ్య, అరుణోదయ నాయకులు సంజీవ, ఎస్‌కె.కరీం, ఎస్‌కె.సయ్యద్, యానాల నాగిరెడ్డి, దుబ్బాక జానయ్య, బుర్రి శ్రీను, సతీష్, గణేష్, రాజు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

శుభాకాంక్షలు తెలిపిన మందుల సామేలు

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు, మహిళలకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ, శాంతులతో ఉండాలని కోరారు.

అయుత ధర్మదీక్షలో పాల్గొనాలి

అర్వపల్లి : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు కోసం ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మదీక్షలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఋషిగంపల జానయ్యగౌడ్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 25 నుంచి 30ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన వారికి పదవీ విరమణ అనంతరం భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలు తమ బాధ్యతను మరిచి సీపీఎస్‌ను తేవడం శోచనీయమన్నారు. సమావేశంలో సంఘం నాయకులు ఎం. నవీన్‌కుమార్, పి. గణేష్, వరుణ్, ఎన్. సత్యం పాల్గొన్నారు.

సూర్యానాయక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా కిరణ్

తుంగతుర్తి : సూర్యానాయక్ అసోసియేషన్ మండల నూతన కమిటీని ఆదివారం బండ రామారం ఆవాసం సూర్యతండాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లకావత్ కిరణ్, ప్రధాన కార్యదర్శిగా లకావత్ యాకూ నాయక్, ఉపాధ్యక్షుడిగా రఘు, జాయింట్ సెక్రటరీగా నరేష్, కోశాధికారిగా సీతారాం నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మోతీలాల్, జయచందర్‌నాయక్, రాందాస్, సుక్రూ, మోహన్, ముకుందా, భిక్షం, సోమలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

24గంటల విద్యుత్ సరఫరాను ఉపసంహరించుకోవాలి

నూతనకల్ : వ్యవసాయ సాగుకు ప్రభుత్వం 24గంటలు విద్యుత్ సరఫరా చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. 9గంటల విద్యుత్ సరఫరా సమయంలోనే విద్యుత్ మోటార్లకు నీరు అందడం లేదని 24గంటలు విద్యుత్ సరఫరా చేయడం వలన తాగడానికి నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని తెలపారు. ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని 12గంటలు విద్యుత్ సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తొట్ల అచ్చయ్యగౌడ్, మద్దెల రామ్మూర్తిగౌడ్, భయ్యా కొమరయ్య, గంజి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నాగారం : అనారోగ్యానికి గురైన వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరిలోని తన నివాసంలో పసునూర్ గ్రామానికి చెందిన కుంభం శ్రీకాంత్‌కు మంజూరైన రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని అంబయ్య, నాయకులు పాశం యాదవరెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, కల్లెట్లపల్లి శోభన్‌బాబు, పొదిల రమేష్, కుంభం లింగయ్య, మల్లెపాక కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.


చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నూతన సంవత్సర వేడుకలు


నూతనకల్ : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి : నూతన సంవత్సరంలో వైద్య సిబ్బంది ప్రభుత్వం చేపట్టే సేవా కార్యక్రమాల్లో ముందుండి విజయం సాధించాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్‌ను కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శివప్రసాద్, ప్రజ్ఞా, వైద్య సిబ్బంది సముద్రాల సూరి, బొమ్మగాని నర్సయ్య, భద్రు, ధనమ్మ, జానకమ్మ, సోమయ్య, యాదగిరి, నర్సింహాచారి, భారతి, దేవేంద్ర, ఉపేంద్ర, స్వాతి, సుజాత, రూప, రజిత, కమల, స్వప్న పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఈటూరు జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం అనాథ విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు పసుపులేటి రఘు పాఠశాలలోని తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు అఖిల్, మౌనిక, హరిచందన, పూజ, మహేశ్వరి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో..

నాగారం పోలీస్‌స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూఇయర్ కేక్‌ను కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ జహంగీర్, సతీష్, వీరన్న, ప్రసాద్, రషీద్ పాల్గొన్నారు.

నూతనకల్ : 2018 నూతన సంవత్సర వేడుకలను మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, యూత్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, టీఆర్ఎస్, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, కందాల దామోదర్‌రెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, ఎలిమినేటి క్రిష్ణప్రశాంత్, ఇమ్మరెడ్డి దామోదర్‌రెడ్డి, పానబోయిన శంకర్, ఇమ్మరెడ్డి ముత్యంరెడ్డి, బత్తిని వెంకటేశ్, ఇమ్మరెడ్డి మహేష్‌రెడ్డి, బాణాల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన మల్లెపాక శివమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.


ఆర్థికసాయం అందజేస్తున్న రమేష్‌గౌడ్

ఈ సందర్భంగా ఆదివారం టీఆర్ఎస్‌పార్టీ మండల నాయకుడు పొదిల రమేష్‌గౌడ్ మృతిరాలి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.3,116 ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించినవారిలో టీఆర్ఎస్, టీఆర్ఎస్వీ నాయకులు ఉమేష్‌గౌడ్, మల్లెపాక కృష్ణ, కమటం రాజేశ్, పరశురాములు, మల్లెపాక సతీష్, చింతల శ్రీను, మల్లెపాక గోపి, నరాల నరేష్, గణేష్, కుంభం వెంకన్న తదితరులు ఉన్నారు.

గోదాదేవికి పూజలు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తిరుపావై పఠనం, తులసి అర్చన నిర్వహించి 58 పాత్రలలో వెన్నను స్వామివారికి, గోదాదేవికి నివేదన చేశారు. మంగళశాసనం చేసి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రామాచార్యులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న భక్తులు

Zone Guide

రెడ్డి జాగృతి మండల కమిటీ ఎన్నిక


ఎన్నికైన రెడ్డి జాగృతి కమిటీ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల రెడ్డి జాగృతి మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో రెడ్డి జాగృతి సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా కేజీడి యాదవరెడ్డి, తిరుమలగిరి పట్టణ అధ్యక్షుడిగా సంకెపల్లి నరోత్తమ్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడిగా అమృతారెడ్డి, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడిగా దుంబాల విజయేందర్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా మూల రాజిరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగారెడ్డి, మందడి సోమేష్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, కాకి వెంకట్‌రెడ్డి, మంద పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం మండల కమిటీ ఎన్నిక


నియామకపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం మండల నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుంభం సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కె. జగన్, ఉపాధ్యక్షులుగా మోదాల సైదులు, డి. శ్రీను, కోశాధికారిగా కె. వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా ఎం. అశోక్, శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి నియామకపు పత్రాన్ని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, అలీ, రామ్మూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు జి. లింగమూర్తి, పులిజాల వేణుగోపాల్‌రావు, సురేష్ అందజేశారు.

సీసీరోడ్ల పనులు ప్రారంభం

తుంగతుర్తి : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం గొట్టిపర్తి ఆవాసం బాపన్ బావితండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.10లక్షలు, ఎమ్మెల్యే గాదరి కిశోర్ నిధుల నుంచి మొత్తం రూ.20లక్షలతో సీసీరోడ్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు దాయం విక్రంరెడ్డి, ఎంపీటీసీ తెడ్డు కృష్ణారావు, తాటికొండ సీతయ్య, సంద వెంకన్న, హరిబాబు, వెంకన్న, యాకయ్య, సైదులు, లింగయ్య, నగేష్, రమేష్, వంశీ పాల్గొన్నారు.

పన్ను రద్దు చేయడంపై హర్షం

మద్దిరాల : గౌడ కులస్తులకు ఎన్నో ఏళ్లుగా కడుతున్న పన్నును తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయడం పట్ల గౌడ కులస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో చిత్తలూరి సతీష్, మద్దెల నరేష్, కన్నా వీరన్న, పులుసు శ్రీనివాస్, తీగల వెంకన్న, మద్దెల వెంకన్న, చామకూరి మధు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : గీత కార్మికులు ప్రభుత్వానికి చెల్లిస్తున్న చెట్టు పన్ను రద్దు చేస్తున్నట్లుగా ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావుగౌడ్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి తొట్ల వెంకన్నగౌడ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మొగుళ్ల వెంకన్న, మారగాని వెంకటాచలం, పులుసు రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవాలి

అర్వపల్లి : విద్యార్థులు పట్టుదలతో చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. మల్లయ్య కోరారు. ఆదివారం ఈ పాఠశాల విద్యార్థులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వనభోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా మిమిక్రీ మాంత్రికుడు వజ్ఞ ఉపేందర్ మిమిక్రీ ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, వీరయ్య, మురళి, శ్రీనివాస్, రాజేష్, సరిత, సాయి పాల్గొన్నారు.